నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ శుక్రవారం 26-2-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 177 పేజీలు:4 వెల: రూ.1/-

పల్లె, పట్టణ ప్రగతి పై స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ సీనియర్ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించిన దృశ్యాలు.

పంచాయితీ చట్టాలను పక్కాగా అమలు చేయాలి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

పారిశుద్యానికి పెద్దపీట వేయాలి

పల్లె ,పట్టణ ప్రగతిపై సిఎస్ సోమేశ్ సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాలను గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అంకిత భావంతో అమలు చేయలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అన్నారు. ఈ చట్టాల అమలు కోసం అడిషనల్ కలెక్టర్ పోస్టులను మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ సీనియర్ అధికారులతో పల్లె, పట్టణ ప్రగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌ను గుర్తు చేస్తూ ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలను శుభ్రంగా, పచ్చదనంగా , ఆరోగ్యవంతంగా ఉంచాలన్నారు. గ్రామపంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలకు ప్రతి నెల రెగ్యులర్ గా రూ.456 కోట్లను విడుదలతో పాటు ట్రాక్టర్లు, ట్యాంకర్లు ఇవ్వడంతో ఎటువంటి సమస్యలు లేవన్నారు. అడిషనల్ కలెక్టర్లు గ్రామపంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలను తనిఖీ చేసి ప్రతి రోజు రహదారులను, డ్రైన్లను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు ఉంటాయన్నారు. స్థానిక సంస్థలలో వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ మరియు డంపింగ్ షెడ్స్, సమీకృత వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ మార్కెట్లు లాంటి నిర్మాణ కార్యక్రమాలు చేపట్టినందున వీటిని మార్చి, 2021 లోగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సీఎస్ కోరారు. పచ్చదనం కోసం చేపట్టిన పల్లె ప్రకృతి వనం తరహాలో బ్రీ పార్క్స్, మల్టీ లెవల్ ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి పూర్తి చేయాలన్నారు. నూతన చట్టం ప్రకారం బ్జడెట్‌లో 10 శాతాన్ని గ్రీన్ బ్జడెట్‌గా వినియోగించాలన్నారు. దెబ్బతిన్న మొక్కలను వెంటనే రీప్లేస్ చేయాలన్నారు. వేసవి సీజన్ లో మొక్కలు బతికేలా గ్రామ పంచాయతీలలో ఉన్న ట్రాక్టర్లు, ట్యాంకర్ల ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణ అనుమతులు జారీ చేయడం కోసం టీఎస్ బిపాస్ ను అమలులోకి తీసుకోవచ్చామన్నారు. భవన నిర్మాణ అనుమతులు వేగంగా జారీ తో పాటు ఎటువంటి ఆక్రమణలు లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. దెబ్బతిన్న మొక్కలను వెంటనే రీప్లేస్ చేయాలన్నారు. వేసవి సీజన్ లో మొక్కలు బతికేలా గ్రామ పంచాయతీలలో ఉన్న ట్రాక్టర్లు, ట్యాంకర్ల ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణ అనుమతులు జారీ చేయడం కోసం టీఎస్ బిపాస్ ను అమలులోకి తీసుకోవచ్చామన్నారు. భవన నిర్మాణ అనుమతులు వేగంగా జారీ తో పాటు ఎటువంటి ఆక్రమణలు లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు.

మరోమారు పెరిగిన వంటగ్యాస్ ధరలు

తాజాగా 25 రూపాయలు పెంచిన కేంద్రం

ఈ నెలలోనే పెరిగిన వందరూపాయలు

నిత్యావసర వస్తువులదీ అదే దారి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): వంట గ్యాస్ సిలిండర్ ధర మరోమారు పెంచారు. తాజాగా సిలిండర్‌పై రూ. 25 పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఒక్క నెలలోనే గ్యాస్ ధరను పెంచడం ఇది మూడోసారి కాగా, మొత్తంగా వందరూపాయలు పెరగడం గమనార్హం. మొదటిగా ఈ నెల నాలుగున సిలిండర్‌పై రూ.25 పెంచిన ప్రభుత్వం ఈ నెల 14న మరోసారి రూ. 50 పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో రూ. 792 ఉన్న వంట గ్యాస్ ధర రూ. 817కి చేరింది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో అల్లాడుతున్న మధ్య తరగతి, పేద ప్రజలపై కేంద్రం గ్యాస్ ధర పెంపుతో వారి నెత్తిన బండవేసినట్లయింది. మొత్తంగా గ్యాస్ ధరలు కూడా వేయికి చేరువగా పరుగులు తీస్తోంది. ఇప్పటికే వంటింటి సామాన్ల ధరలు అమాంతంగా పెరిగాయి. నిత్యావసర ధరల పెరుగుదలు అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. మరీ ముఖ్యంగా వంటనూనెల ధరలు మండుతున్నాయి. నలుగురు సభ్యులున్న చిన్న కుటుంబంలో నెలవారీ సరుకులకు రూ.1,500 నుంచి 2వేల వరకు ఖర్చవుతుంది. అదే పెద్ద కుటుంబమైతే రూ.3వేల నుంచి 4వేల వరకు బ్జడెట్ కేటాయించాల్సి వస్తోంది. నానాటికీ పెరుగుతున్న ధరలతో సాధారణ, మధ్య తరగతి వర్గాలు ఇప్పుడు ఇతర కేటాయింపులకు కోతలు వేసుకోవాల్సి వస్తోంది. మార్కెట్లో పామాయిల్ ధర నెల క్రితం లీటరు రూ.95. ఇప్పుడు రూ.115కు పెరిగింది. నెల క్రితం మినపగుళ్ల రూ.110. ఇప్పుడు వాటి ధర రూ.126కు ఎగబాకింది. 2నెలల క్రితం కిలో పెసలు రూ.95కు విక్రయించగా, ఇప్పుడు రూ.100కు చేరింది. మార్కెట్లో నిత్యావసరాల ధరలు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి. పప్పులు, నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోతుండటంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. కేజీపై రూ.10- 20 పెరగడం సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతోంది. మినపగుళ్లు, పెసలు, వేరుశెనగ, పామాయిల్ ధరల్లో పెరుగుదల బాగా కనిపిస్తోంది. పామాయిల్, వేరుశెనగ, సన్‌ఫ్లవర్ వంటనూనెల ధరలు సంక్రాంతికి ముందునుంచే విపరీతంగా పెరుగుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో సన్‌ఫ్లవర్, వేరుశెనగ నూనె, ఉత్తరాదిలో సోయా, ఆవ నూనె ఉపయోగిస్తారు. రష్యా నుంచి వచ్చే సన్‌ఫ్లవర్ ఆయిల్ ముడిసరుకు దిగుమతి తగ్గిపోవ డంతో కజికిస్థాన్ నుంచి తెప్పించుకుంటున్నారు. అమెరికా నుంచి సోయా, ఆవనూనెకు సంబంధించిన ముడిసరుకు సింగపూర్ మీదుగా వస్తున్నాయి. వాటిపై కేంద్రం విధించే పన్నులు తగ్గిస్తున్నప్పటికీ, అక్కడి కంపెనీలు మాత్రం సుంకాన్ని పెంచేస్తున్నాయి. దేశంలో వేరుశెనగ పంట అధికంగా ఉన్నప్పటికీ ఆ ఉత్పత్తిని చైనాకు ఎగుమతి చేస్తున్నారు. ఫలితంగా ఆ దేశం నుంచే పామాయిల్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. వంటనూనెల కు సంబంధించిన పం టలకు కేంద్రం రాయితీలు ఇవ్వకపోవడం, నూనె వినియోగం బా గా పెరుగుతుండటంతో ముడిసరుకును ఉత్పత్తి చేసే దేశాలు సుంకాలను పెంచేస్తున్నాయి. గతంలో ఈ నూనెలపై సబ్సిడీలు ఉండేవి. వాటిని కేంద్రం రద్దు చేసింది. ఇప్పుడు ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారు. ఇకపోతే కొద్దినెలల క్రితం కొండెక్కి కూర్చున్న ఉల్లి ధరలు దిగినట్టే దిగి మళ్లీ పైకి ఎగబాకాయి. మొన్నటివరకూ 3కిలోల ఉల్లిపాయలు రూ.100కు వచ్చేవి. ఇప్పుడు కిలో రూ.50కి విక్రయిస్తున్నారు. పంట లేకపోవడమే ధరలు పెరగడానికి కారణమని వ్యాపారులు చెబుతున్నారు. కర్నూలు పంట సీజన్ జనవరితో ముగియడంతో మహారాష్ట్ర పంటపైనే ఆశలు పెట్టుకున్నారు. కొద్దిరోజుల క్రితం వచ్చిన వరదలకు అక్కడ పంటలను రైతులు పూర్తిగా నష్టపోయారు. సమయానికి వేయాల్సిన పంటను ఆలస్యంగా వేయడంతో దిగుబడి చేతికి రావడం ఆలస్యమవుతోంది. దీనివల్ల ఉల్లి కొరత వచ్చిందని చెబుతున్నారు. తాజాగా మార్కెట్లోకి ఎర్ర ఉల్లిపాయలతో పాటు తెల్ల ఉల్లిపాయలు దిగాయి. కిలో రూ.100 దాటినప్పుడు కూడా కనిపించని ఈ పాయలు ఇప్పుడొస్తున్నాయి. వీటిని గుజరాత్ ఉల్లిపాయలుగా వ్యాపారులు చెబుతున్నారు. ఎర్ర ఉల్లిపాయల కంటే వీటి ఘాటు చాలా తక్కువగా ఉంటుంది. వీటిని కిలో రూ.30కి అమ్ముతున్నారు.

తమిళనాట ఎన్నికల వరాలు

పదవీవిరమణ 60 ఏళ్లకు పెంపు

9, 10, 11తరగతులకు పబ్లిక్ పరీక్షలు రద్దు

చెన్నై,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేల ఆ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

ఇప్పటికే ఉద్యోగులను, ప్రజలను మెప్పించేలా నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం పళనిస్వామి.. అసెంబ్లీ వేదికగా ఆ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు అందించారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 59 నుంచి 60 ఏండ్లకు పెంచుతున్నట్టు సీఎం పళనిస్వామి ప్రకటించారు.

ఇక స్కూల్ విద్యార్థులకు కూడా శుభవార్త వినిపించారు. కొవిడ్ మహమ్మారి విజృంభణ దృష్ట్యా 9, 10, 11 తరగతుల విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలను రద్దు చేస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ తరగతుల విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. సీఎం పళనిస్వామి ప్రకటనల నేపథ్యంలో అటు ఉద్యోగులు, ఇటు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు అసెంబ్లీకి త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది.

చరిత్రలో నేటినిజం



మహారాష్ట్రలో కరోనా విజృంభణ

186 మంది విద్యార్థులకు కొత్తగా కరోనా

ముంబయి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో కరోనా విజృంభిస్తోంది. వాషిం జిల్లాలోని ఒక పాఠశాలకు చెందిన హాస్టల్‌లో 190 కరోనా కేసులు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. 186 మంది విద్యార్థులతో పాటు నలుగురు ఉపాధ్యాయులకు కరోనా సోకిందని అన్నారు. దీంతో ఆ హాస్టల్‌ను కంటైన్‌మెంట్ జోన్‌గా ప్రకటించారు. ఈ విద్యార్థులు అమరావతి, యవాత్మల్ జిల్లాల నుండి వచ్చారని, ఈ రెండు జిల్లాల్లో అధికంగా కేసులు నమోదవుతున్న సంగతి తెలిసిందే. కాగా, గడిచిన 24 గంటల్లో మహారాష్ట్రలో అత్యధికంగా 8వేల కేసులు నమోదయ్యాయి. దీంతో ప్రజలు కరోనా నిబంధనలను పాటించకపోతే.. కఠిన చర్యలు తీసుకుంటామని ముంబయి పోలీసులు హెచ్చరించారు. రాష్ట్రంలో కరోనా కేసులు అత్యధికమవుతున్న నేపథ్యంలో.. నిబంధనలు పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాకరే కూడా పోలీసులను ఆదేశించారు.

రెండోదశ కరోనా కేసులు పెరిగే ప్రమాదం

వీలైనంత త్వరగా సీరం సర్వే చేయాలి

ఇకనుంచి కరోనా బులిటెన్ విడుదల చేయాలి

ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): మళ్లీ కరోనా విజృంభిస్తున్న వేళ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇకనుంచి ప్రతిరోజూ కరోనా బులెటిన్ విడుదల చేయాల్సిందేనని హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రంలో వీలైనంత త్వరగా సీరం సర్వే చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సర్వే నివేదిక సిఫార్సులు అమల య్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పింది. రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై హైకోర్టు విచారించింది. కరోనా పరీక్షలపై ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. జనవరి 25 నుంచి ఈనెల 12 వరకు జరిపిన పరీక్షల వివరాలు తెలిపింది. ఆర్‌టీపీసీఆర్ 1,03,737, రాపిడ్ యాంటీ జెన్ పరీక్షలు 4,83,266 జరిపినట్లు చెప్పింది. జూన్ 3 నుంచి డిసెంబరు వరకు 3 సీరం సర్వేలు జరిగాయని కోర్టుకు తెలిపింది. ఈ సందర్భంగా రెండోదశ కరోనా కేసులు పెరిగే ప్రమాదం పొంచి ఉన్నదని హైకోర్టు హెచ్చరించింది. మహారాష్ట్ర, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయన్న కోర్టు.. ప్రజలు ఎక్కువ సంఖ్యలో గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వ్యాక్సిన్ రిజిస్ట్రేషన్ విధానం విస్తృత ప్రచారం చేయాలని సూచిస్తూ..తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. రెండోదశ కరోనా కేసులు పెరిగే ప్రమాదం పొంచి ఉన్నదన్న హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.

ఢిల్లీలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు మొదలు అయ్యాయి. 15 ఏండ్ల తర్వాత ఫిబ్రవరి నెలలో అక్కడ గరిష్టంగా 32.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. మంగళవారం రోజు 31.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. 2006, ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో 34.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మళ్లీ ఇప్పుడు ఆ స్థాయి ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు వాతావరణ శాఖ పేర్కొంది. 2009 నుంచి 2020 మధ్య కాలంలో 2017, ఫిబ్రవరి నెలలో గరిష్టంగా 32.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. 2020 ఫిబ్రవరి నెలలో 27.8 డిగ్రీలు, 2019లో 28.1 డిగ్రీలు, 2018లో 32 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

పుదుచ్చేరిలో ప్రజా ప్రభుత్వం ఉండాలి

నారాయణస్వామి ప్రజలను తప్పుదోవ పట్టించారు

మత్స్యశాఖ ఏర్పాటుపై రాహుల్ వ్యాఖ్యలపై ఎద్దేవా

పుదుచ్చేరి పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ

పుదుచ్చేరి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): అబద్దాల సంస్కృతితో నిండిపోయిన ఆ పార్టీ నిజంగా ప్రజలకు సేవ చేస్తుందా అని కాంగ్రెస్ పార్టీని ప్రధాని మోదీ నిలదీశారు. మాజీ సీఎం నారాయణస్వామి.. పుదుచ్చేరి ప్రజలను విస్మరించారన్నారు. స్థానిక ప్రజలకు అబద్దాలు చెప్పారని, స్వంత నేతనే తప్పుదోవ పట్టించినట్లు ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ పుదుచ్చేరిలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. ఈ మధ్య తమిళనాడుకు వచ్చిన సందర్భంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు తనను షాక్‌కు గురి చేశాయని ఆయన చెప్పారు. కేంద్రంలో మత్స్యశాఖ ఏర్పాటు చేయడంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలపై మోదీ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్రంలో ఈ శాఖ ఉన్న విషయం రాహుల్‌కు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. 2019లోనే ఎన్డీయే ప్రభుత్వం ఈ శాఖను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఓ కాంగ్రెస్ నేత ఇక్కడికి వచ్చి మత్స్యశాఖ లేదని, తాము ఏర్పాటు చేస్తామని చెప్పడం నన్ను షాక్‌కు గురి చేసింది. నిజమేంటంటే ఆ శాఖ ఇప్పటికే ఉంది. 2019లోనే మా ప్రభుత్వం ఏర్పాటు చేసింది అంటూ రాహుల్ పేరును మోదీ నేరుగా ప్రస్తావించకపోవడం గమనార్హం. ఇకపోతే ఇటీవల కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ పుదుచ్చేరిలో పర్యటించారు. ఆ సమయంలో ఓ మహిళ తమిళ భాషలో తమ ఇబ్బందులు విన్నవించుకున్నది. నివర్ తుఫాన్ సమయంలో ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె ఆరోపించింది. అయితే మాజీ సీఎం నారాయణ స్వామి.. ఆ మహిళ ఫిర్యాదును రాహుల్‌కు తప్పుగా తర్జుమా చేశారు. తుఫాన్ వేళ తమ ప్రభుత్వం ఆదుకున్నట్లు ఆ మహిళ చెబుతోందని రాహుల్ గాంధీకి తప్పుగా తర్జుమా చేసి చెప్పారు. ఈ విషయాన్ని సభలో గుర్తు చేసిన మోదీ.. పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి దేశాన్ని తప్పుదోవ పట్టించినట్లు ఆరోపించారు. పుదుచ్చేరిలో ప్రజల మాట వినే ప్రభుత్వం ఉండాలని, ఢిల్లీలో ఉన్న కొంత మంది కాంగ్రెస్ నేతలు కాదన్నారు. పుదుచ్చేరిలో ఏర్పడబోయే ప్రభుత్వం.. ప్రజల ప్రభు త్వంగా ఉంటుందని, ఎన్డీఏ మీకు ఆ హామీ ఇస్తుందని మోదీ అన్నారు. పార్టీ హైకమాండ్ నేతల చెప్పులు మోయడంలో మాజీ సీఎం నిపుణుడని ప్రధాని ఆరోపించారు.

సోషల్ మీడియాకు కొత్త మార్గదర్శకాలు ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ: సోషల్ మీడియాకు కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. టెక్ కంపెనీలపై ఆధిపత్యం కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త డిజిటల్ ముసాయిదాను తయారు చేసింది. ఇంటర్నెట్ ఆధారిత, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు కొత్త నియమావళిని కేంద్రం రిలీజ్ చేసింది. దీనికి సంబంధించిన ఇవాళ కేంద్ర ఐటీశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ కొన్ని విషయాలను వెల్లడించారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై విస్తృత స్థాయిలో చర్చించామని మంత్రి తెలిపారు. డిజిటల్ కాంటెంట్ విషయంలో 2018 డిసెంబర్‌లో ముసాయిదా తయారు చేశామని, దీంట్లో రెండు క్యాటగిరీలో ఉంటాయన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ట్వీట్ లేదా సందేశం పోస్టు చేసిన వారి తొలి వ్యక్తి సమాచారాన్ని కోర్టు ఆదేశం లేదా ప్రభుత్వ ఆదేశం ప్రకారం సోషల్ మీడియా సంస్థలు బహిర్గతం చేయాలని మంత్రి రవిశంకర్ తెలిపారు. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత, శాంతిభద్రతలు, విదేశీ వ్యవహారాలు, అత్యాచారం, అసభ్య కాంటెంట్‌ను ప్రచారం చేసేవారి విషయంలోనే ఈ చర్యలు వర్తిస్తాయని మంత్రి వెల్లడించారు.

24 గంటల్లో తొలగించాలి..

సోషల్ మీడియా దుర్వినియోగంపై ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను కూడా రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రీవియన్స్ ఆఫీసర్ సదురు సమస్యను 24 గంటల్లో రిజిస్టర్ చేసి.. 15 రోజుల్లో ఆ సమస్యను పరిష్కరిస్తారని మంత్రి రవిశంకర్ చెప్పారు. మహిళల గౌరవానికి సంబంధించిన అంశంలో ఎటువంటి అసభ్యకరమైన ఫోటోలను వాడరాదు. ఆడవారిని తప్పుగా చిత్రీకరిస్తూ ఏవైనా ఫోటోలను అప్‌లోడ్ చేస్తే.. వారు ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే ఆ ఫోటోలను, సందేశాలను తొలగించాలని మంత్రి తెలిపారు. మహిళల పట్ల గౌరవం వల్ల ఈ నియమాన్ని తీర్చిదిద్దినట్లు మంత్రి చెప్పారు.

ఓటీటీపై నిఘా

ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించి మూడు విధానాలను అవలంబించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. ఓటీటీతో పాటు డిజిటల్ న్యూస్ మీడియా సంస్థలు తమ వివరాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్లను తప్పనిసరి చేయడం లేదని, కానీ సమాచారాన్ని సేకరిస్తున్నామని మంత్రి తెలిపారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లతో పాటు పోర్టల్స్ కోసం ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ ఉండాలన్నారు. ఓటీటీలకు స్వయం నియంత్రిత వ్యవస్థ ఉండాలని, సుప్రీం మాజీ జడ్జి లేదా హైకోర్టు జడ్జి లేదా ప్రముఖ వ్యక్తి ఎవరైనా ఆ బాధ్యతలు చూసుకోవాలన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాలపై తప్పుడు లెక్కలు

మంత్రి కెటిఆర్ ప్రకటనపై దాసోజు మండిపాటు

గన్‌పార్క్ వద్ద బహిరంగ చర్చకు రావాలని సవాల్

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఏర్పడిన తర్వాత భారీగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిమచామని ఐటీశాఖ మంత్రి కేటీఆర్ తప్పుడు లెక్కలుచూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్‌కుమార్ విమర్శించారు. మంత్రి కేటీఆర్‌కు నిజాయితీ ఉంటే ఉద్యోగ ఖాళీలపై గన్‌పార్క్‌వద్ద బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ఇంతపచ్చిగా అబద్దాలు ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఈసందర్భంగా శ్రావణ్ కుమార్ ఒక ప్రకటన చేస్తూ ప్రగతి భవన్‌లో కూర్చొని, బుగ్గ కారులో తిరుగుతూ అధికార మదంతో విర్రవీగుతున్న కేటీఆర్‌కు అసలు తెలంగాణ ఉద్యమం ఎందుకు జరిగిందో సోయుందా? అంటూ ప్రశ్నించారు. దాదాపు 1500 మంది బిడ్డలు బలిదానం చేసుకున్న చరిత్ర గుర్తుందా? అన్నారు. మీఇంట్లో ఉద్యోగాలు పంచుకోవడానికి తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానం చేసుకోలేదన్నారు. నాలుగుకోట్ల మంది ప్రజల పిల్లలకు , యువతకు , విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. వాళ్లజీవితాలు బావుండాలని తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలనే లక్ష్యంతో ఉద్యమాలు జరిగాయన్నారు. యూనివర్శిటీల్లో విద్యార్థులు జై తెలంగాణ అని పోరాటం చేసింది తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, నిళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదం కేటీఆర్ మర్చిపోయారా? అంటూ ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ ఐటీఐఆర్ గురించి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. ఐటీఐఆర్ రాహుల్ గాంధీ కల అని చెప్పారు. పొన్నాల లక్ష్మయ్య ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే 50 ఎకరాల భూములను గుర్తించారని తెలిపారు. కేవలం 13వేల కోట్ల రూపాయలు 15 ఏళ్లలో ఖర్చుపెట్టాలి. అని దాని ద్వారా రెండున్నర లక్షల కోట్ల ఇన్‌వెస్ట్‌మెంట్‌లు వస్తాయని, 50వేల ఉద్యోగాలు వస్తాయని గుర్తించారు. కేంద్రంలో ఉన్నబిజెపి సర్కార్ 13వేల కోట్ల నిధులను ఇవ్వలేదని కుంభకర్ణుడు నిద్రనుంచి లేచినట్టు కేటీఆర్ ఇప్పుడు చేతకానిమాటలు చెబుతున్నారు. కేంద్రం ఇవ్వకపోతే మీ ఎంపీలు ఏం చేస్తున్నారు? ఏనాడైనా తెలంగాణకు ఇది కావాలని పోరాటం చేశారా మీ నాయకులు? ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని శ్రావణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

స్కోచ్ ర్యాంకింగ్‌స్లో కెటిఆర్‌కు చోటు

-ఐటీ మంత్రిగా ఉత్తమ పనితీరుకు అవార్డు

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ఈ-గవర్నెన్స్‌లో తెలంగాణ రాష్ట్రం దూసుకుతుంది. దేశంలోనే ముందంజలో ఉందని మరోమారు నిరూపితమైంది. ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నందుకుగాను 2020 ఏడాదికిగాను రాష్ట్రానికి స్కోచ్ గ్రూప్ 'ఈ-గవర్నెన్స్ స్టేట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది. అదేవిధంగా ఐటీ మంత్రిగా ఉత్తమ పనితీరుకు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను స్కోచ్ 'బెస్ట్ ఫెర్మార్మింగ్ ఐటీ మినిస్టర్' అవార్డు వరించింది. కొవిడ్-19 సంక్షోభం లోనూ మెరుగైన ప్రజా సేవలు అందించే ందుకు తెలంగాణ ఆధునిక సాంకేతికను వినివిగా వినియోగించుకుంది. 2016లో సైతం మంత్రి కేటీఆర్ స్కోచ్ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నారు. దేశంలోనే రెండు సార్లు స్కోచ్ అవార్డు దక్కించుకున్న ఐటీశాఖ మంత్రిగా కేటీఆర్ రికార్డు నెలకొల్పారు. సాంఘిక, ఆర్థిక సమస్యలతో వ్యవహరించే స్కోచ్ గ్రూప్ భారతదేశంలోనే ప్రముఖ థింక్ ట్యాంక్. నాన్స్, టెక్నాలజీ, ఎకనామిక్స్, సాంఘికరంగాల్లో అత్యున్నత స్వతంత్ర పౌర పురస్కారాలను ఏర్పాటు చేసి ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందిస్తుంది. భారత్‌ను మరింత మెరుగైన దేశంగా మార్చేందుకు కృషి చేస్తున్న ప్రజలు, ప్ర

నేటినిజం
శుక్రవారం 26-2-2021

మోడీ దెబ్బకు త్వరలో విద్యుత్ షాక్ !

ప్రైవేటు రంగానికి ఎంతో ప్రాధాన్యం ఉందని చెబుతున్న ప్రధాని మోడీ ఒక్కో సంస్థ గొతు నులిమే యత్నాల్లో ఉన్నారు. రాష్ట్రాలు అప్రమత్తంగా లేకుంటే... లేదా తమ అవినీతి అక్రమాలు ఎక్కడ బయట పడతాయో అని కిమ్మనకుండా ఉంటే కేంద్రం తనపని తాను చేసుకుని పోవడం ఖాయం. వివిధ సంస్థల స్థానంలో త్వరలోనే విద్యుత్ రంగం కూడా చేరనుందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించాలన్న ఏకైక సూత్రాన్ని ఆధారం చేసుకుని మోడీ తన ప్రైవేటీకరణ చర్యలను వేగంగా అమలు చేయబోతున్నారు. ఎన్నికలు మరో మూడేళ్లకు గానీ లేకపోవడం..లేదా జమిలి ఎన్నిక లంటూ బెదిరించడం వంటి ప్రకటనలతో తన పని కానిచ్చేస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయ విద్యుత్‌కు మోటర్లు బిగించే పని ఎపిలో మొదలయ్యింది. దీనిని వ్యతిరేకించడానికి సిఎం జగన్ సాహసించడం లేదు. ప్రత్యేకహోదా ఇవ్వకపోయినా, అమరావతి నిర్మాణానానికి సహకరించకపోయినా, పోలవరానికి కొర్రీలు పెట్టినా, విశాఖ ఉక్కును ప్రైవీకరిస్తామన్నా..కిమ్మనడం లేదు. ఓ రకంగా చెప్పాలంటే తెలంగాణలో టిఆర్ఎస్ నేతలు మాత్రమే గట్టిగా నిలదీస్తున్నారు. తెలంగాణకు ఏం చేశావో చెప్పాలని గట్టిగానే అడుగు తున్నారు. ఈ క్రమంలో ప్రైవేటీకరణలో మరో అంకానికి తెరలేచింది. విద్యుత్ రంగంలో కేంద్రం తీసుకుం టున్న చర్యలు రాష్ట్రాలను చీకట్లోకి నెట్టేసేలా ఉన్నాయి. ప్రభుత్వ రంగంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కాం లైన్లు, నెట్‌వర్క్‌ను ఉపయోగించుకొని ప్రైవేట్ డిస్కాములను సమాంతరంగా ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలు ఓ హెచ్చరికగానే భావించాలి. టెలికాం రంగం మాదిరిగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరిస్తే వినియోగదారులకే మేలు జరుగుతుందని, కొత్త ఉద్యోగాలు వేలల్లో వస్తాయని వాదించేంతగా కేంద్ర నిర్ణయం జరిగిందని అంటున్నారు. కేంద్రం తెస్తున్న విద్యుత్ చట్ట సవరణలతో వ్యవసాయానికి, పేదలకూ తీవ్ర నష్టం కలుగుతుంది. కనుక ప్రజలతో పాటు అనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నారు. ఉద్యోగులు, కార్మికులేగాక విద్యుత్ అధికారులు సైతం ఆందోళనగా ఉన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు కూడా విద్యుత్ చట్ట సవరణలకు వ్యతిరేకంగా ఉమ్మడిగా కలిసి కేంద్రాన్ని ప్రతిఘటించాలి. అన్ని శక్తులూ సంఘటితమై కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. తనకు నచ్చిన డిస్కాంను ఎంపిక చేసుకునే అవకాశం విద్యుత్ వినియోగదారులకు ఇవ్వాలన్న కేంద్రం వాదన విచిత్రంగా ఉంది. అంటే ప్రైవేట్ రంగంలో విద్యుత్‌ను ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వరంగాన్ని దెబ్బతీయడమే తప్ప మరోటి కాదు. ఈ సాకుతో పంపిణీ రంగ ప్రైవేటీకరణ పక్రియను కేంద్రం వేగవంతం చేస్తోంది. 1990 వ దశకంలో ప్రారంభమైన సంస్కరణలతో త్వాలే భరించాలనడం వంటి ప్రతిపాదనలను కేరళ, తెలంగాణతో సహా 13 రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా వ్యతిరే కించాయి. వ్యవసాయానికి ఉచిత లేదా చౌక విద్యుత్, దళితులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాలకు ఉచితంగా, సాధారణ గృహ వినియోగదారులకు తక్కువ రేటుతో సరఫరా చేస్తున్న విద్యుత్‌కు గడ్డు కాలం ఏర్పడనుంది. ఈ పరిస్థితి కనుమరుగవుతుందన్న రాష్ట్రాల వాదనలను కేంద్రం పట్టించుకునేలా ఉంది. రాష్ట్రాల అభ్యంతరాలను కాదని కేంద్రం చట్ట సవరణకు యత్నిస్తూనే ఉంది. తాజాగా తెచ్చిన సవరణలను కనీసం కేంద్ర విద్యుత్ శాఖ వెబ్‌సైట్‌లో కూడా ఇంతవరకూ ప్రచురించలేదనే విమర్శలను కూడా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటైన పంపిణీ వ్యవస్థపై ప్రైవేట్ గుత్తాధిపత్యం ఏమిటని వీడియో కాన్ఫరెన్స్‌లో దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా ప్రశ్నించాయి. తమకు పోటీగా ప్రైవేటు డిస్కాములను ఏర్పాటు చేసే ప్రతిపాదనపై అనేక రాష్ట్రాల అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినా కేంద్ర మంత్రి మొండిగా వ్యవహరించడం అమానుషం. ఆదాయం ఎక్కువ ఉన్న ప్రాంతాలను ప్రైవేట్‌కు అప్పగిస్తారని, దీనివల్ల తాము నష్టపోతామనీ, ఉద్యోగుల పరిస్థితి ఏమవుతుందని చేసిన వ్యాఖ్యలను కూడా కేంద్రం పట్టించుకునేలా లేదు. ప్రైవేట్ కంపెనీలకు అవసరమైన నెట్‌వర్క్, లైన్లు అంతా కూడా ప్రభుత్వ విద్యుదుత్పాదన (జెన్‌కో) రంగ ప్రైవేటీకరణ గరిష్ట స్థాయికి చేరుకోగా ఇప్పుడు పంపిణీ రంగాన్ని ప్రైవేటుకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం తెగబడింది. క్రాస్ సబ్సిడీలు ఎత్తివేయడం లేదా తీవ్రంగా తగ్గించడం, రాయితీలిచ్చినా అవి నగదు బదిలీగా ఆయా రాష్ట్ర ప్రభుడిస్కాంల నుంచే వాడుకుంటాయని మంత్రి చెప్పడం చూస్తుంటే కేంద్రం నిర్ణయం జరిగిపోయిందన్న వాదనా ఉంది. ఇందుకు కొంత నగదు ప్రైవేట్ కంపెనీలు డిస్కాంలకు చెల్లిస్తాయని, నిర్వహణ అంతా డిస్కాంలే చూడాలనడం దుర్మార్గం. సౌర, పవన వంటి సంప్రదాయేతర విద్యుత్‌ను ఎక్కువగా కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం షరతులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వాలకు గుదిబండ అవుతుంది. ప్రభుత్వరంగం లోని థర్మల్ స్టేషన్లు నిరుపయోగమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. ఆంధ్రప్రదేశ్‌తో సహా కొన్ని రాష్ట్రాలు సంప్రదాయేతర విద్యుత్‌ను అధిక ధరకు కొనుగోలు చేసి నష్టపోయిన నేపథ్యంలో ఇప్పుడు దాన్ని మరింత పెంచడం ప్రైవేటుకు లబ్ది చేకూర్చడానికే తప్ప మరోటి కాదు.మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల నడ్డి విరిచేలా ఉన్నాయి. ఇదంతా ప్రైవీటీకరణ మంత్రంగా చూడాలి. బ్యాంకులను, బీమా సంస్థలను ప్రైవేటీకరించడం, ప్రభుత్వ ఆస్తులను అమ్మడం, బీమారంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం వంటి చర్యలతో పాటు దేశానికి మూలస్తంభంగా ఉన్న విద్యుత్ రంగం కూడా త్వరలో మాయం అవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. దీంతో ప్రజలకు గట్టిగా షాక్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది.నిరుద్యోగ సమస్యకు ప్రైవేటీకరణ ద్వారా పరిష్కారం దక్కుతుందన్న ప్రచారం కూడా చేస్తున్నారు. గ్రామాల్లో ప్రైవేట్ రంగం పెట్టుబడులు పెట్టడమే సమస్యలకు తగిన పరిష్కారమని పేర్కొనడం కూడా ప్రైవేటీకరణను వేగంగా పట్టాలకు ఎక్కించే పనిలో పడ్డారు. గతంలో కాంగ్రెస్, బిజెపిలు కూడా ఇంత వేగంగా పావులు కదపలేదు. సంస్కరణలకు ఆద్యుడైన పివి నరసింహారావు దేశాన్ని గట్టెక్కించే ప్రయత్నం చేస్తే.. ఆ తరవాత వచ్చిన వారంతా ఆ ఫలాలలను ప్రైవేట్‌కు బంగారు పళ్లెంలో అప్పగించే పనిలో ఒకరిని మించి ఒకరు పోటి పడ్డారు. అందులో మోడీ గోల్డ్ మెడల్ కొట్టబోతున్నారు.

అమరావతి కోసం ఆగని ఆందోళనలు

436వ రోజుకు చేరుకున్న నిరసనలు

అమరావతి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): రాజధానిగా అమరావతిని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు, మహిళలు చేపట్టిన నిరసనలు 436వ రోజుకు చేరుకున్నాయి. మందడం, తుళ్లూరు, వెలగపూడి, వెంకటపాలెం, కృష్ణాయపాలెం, ఎర్రబాలెం, ఉద్దండరాయుని పాలెం, రాయపూడి, నీరుకొండ, అనంతవరం, పెదపరిమి, ఐనవోలు, నెక్కల్లు, దొండపాడు, బేతపూడి, ఉండవల్లి తదితర గ్రామాల్లోని శిబిరాల్లో రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. రాజధానిగా అమరావతి కొనసాగుతుందని ప్రభుత్వం చెప్పే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని రాజధాని రైతులు స్పష్టం చేశారు. కరోనా సూచనలు పాటిస్తూ అమరావతి ఉద్యమం సాగుతోంది. మరోవైపు విశాఖ ఉక్కు సాధిస్తామని అమరావతి రైతులు తెలిపారు. ఈ మేరకు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ రైతులు, మహిళలు రిలే దీక్షలు చేస్తున్నారు.

జోరుగా డబుల్ ఇళ్ల నిర్మాణాలు

ప్రత్యేకంగా దృష్టి పెట్టిన మంత్రి పువ్వాడ

ఖమ్మం,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): పేదలకు అందరికీ ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సీఎం కెసిఆర్ ఆకాంక్ష మేరకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలుజోరుగా సాగుతున్నాయి. మంత్రి పువ్వాడ అజ్ శ్రద్ధపెట్టి నిర్మాణాలపై ఎపస్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. త్వరగా పూర్తయిన వాటిని లబ్దిదారులకు కేటాయిస్తున్నారు. దీంతో లబ్దిదారులు కూడా త్వరగా ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో కోట్లాది రూపాయలు వెచ్చించి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తోంది. గత తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణాలు ప్రారంభం కాగా, రెండవ దఫా టీఆర్ఎస్ ప్రభుత్వమే రావడంతో మళ్లీ ఈ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. ఇప్పటికే కొంత మంది పేదలు ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని ఇళ్లు కూడా గృహప్రవేశాలకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పేదలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఉభయ జిల్లాల్లో ఇళ్ల నిర్మాణం ఊపందుకుంది. భద్రాచలం, పినపాక, ఇల్లెందు, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల పరిధిలో మొత్తం 4,218 డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరయ్యాయి. భద్రాచలం ఐటీడీఏ ఇంజనీరింగ్‌శాఖ ఆధ్వర్యంలో ఈ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. భద్రాచలం నియోజకవర్గంలో 700 లు మొత్తం 958 డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు మం జూరయ్యాయి. ఇలా రెండు జిల్లాల్లో 4218 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. రూ. 22862.02 కోట్ల రూపాయలు ఇందుకోసం ప్రభుత్వం వెచ్చిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా పరిధిలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం ఊపందుకుంది. ఇప్పటికే 1449 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. పలు నిర్మాణాలు టెండర్ల దశలో ఉన్నట్లు భద్రాచలం ఐటీడీఏ ఈఈ కోటిరెడ్డి తెలిపారు. స్థల సమస్యతో కొన్ని చోట్ల డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మాణాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు వివరించారు.

వివిధ విభాగాల పనితీరును పోలీసులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్. డిసెంబర్ 25 (నేటినిజం ప్రతినిధి):విధినిర్వాహణలో భాగంగా ప్రతిరోజు ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల సేవలను ఎప్పటికప్పుడూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారానే తమ సమర్థతకు గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. ప్రతివిభాగం ఏరోజుపనులను ఆరోజు పూర్తిచేసిన తర్వాత ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంలో అలసత్వం చేసినట్లయితే చేసిన పనులకు గుర్తింపు లభించదనే విషయాన్ని అన్నిస్థాయిలకు చెందిన వివిధ విభాగాల ఇంఛార్జీలు, సంబంధిత అధికారులు గుర్తించాలని చెప్పారు.

శుక్రవారంనాడు కరీంనగర్ కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఇంఛార్జీలు, సంబంధిత అధికారులతో విభాగాల పనితీరును సమీక్షిస్తూ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి కమిషనరేట్ కేంద్రంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏరోజు చేస్తున్న పనులను ఆరోజు అప్‌లోడ్ చేసే భాధ్యతను సంబంధిత పోలీసు అధికారులు, స్టేషన్ల రైటర్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ అయ్యేలా చూడాలన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల్లో 95శాతం వరకు సఫలీకృతం అవుతున్నా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ ఆలస్యం అవుతుండటంతో సరైన గుర్తింపును పొందలేకపోతున్నామని తెలిపారు. ధరఖాస్తులకు సంబంధించిన విచారణలు పూర్తయిన వెంటనే అందుకు సంబంధించిన రెండు ధృవపత్రాలు జతచేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. వివిధ పట్టణాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన పాయింట్‌పుస్తకాలను గస్తీల సందర్భంగా పరిశీలించాలని పేర్కొన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాల పనితీరును ప్రతిరోజు సమీక్షించాలని చెప్పారు. పెద్దపెద్ద నేరాలు జరుగకుండా ముందస్తుచర్యలుగా చిన్నచిన్న నేరాలపై ఈ-పెట్టి కేసులను నమోదుచేయాలని ఆదేశించారు. ఈ-పెట్టి కేసుల నమోదు ద్వారా పలురకాల నేరాలు నియంత్రణలోకి వస్తాయని చెప్పారు. నేనుసైతం, కమ్యూనిటి సిసి కెమెరాల ఏర్పాటులో భాగంగా ప్రారంభించబడుతున్న సిసి కెమెరాల వివరాలను సైతం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా విధినిర్వాహణలో ఉన్న పోలీసులు అన్నివర్గాల ప్రజలతో కొంతసేపు సమావేశమై ప్రజల రక్షణ,భద్రతల కోసం పోలీస్‌శాఖ తీసుకుంటున్న చర్యలపై అవగాహన కలిగించాలని చెప్పారు. ఈ సమావేశాలు నిర్వహించడం ద్వారా అన్నివర్గాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందుతాయని సూచించారు. పోలీస్‌స్టేషన్లలోని కొన్ని విభాగాలు ఆశించిన స్థాయిలో రాణిస్తున్నాయని అభినందించారు. అలాగే మరికొన్ని విభాగాల అసంపూర్ణమైన సమాచారం కలిగిఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. దేశ ఉన్నతన్యాయస్థానం సుప్రీంకోర్టు వెలువరించే ఉత్తర్వులపై పరిపూర్ణమైన అవగాహన కలిగిఉండాలని చెప్పారు. కొన్ని ప్రత్యేక కేసుల్లో భాదితులు పేర్లను ఎక్కడా వెలువరించకూడదని, అలాంటి ఉత్తర్వులను పాటించని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంలో తరచూ ఆలస్యం జరిగినట్లయితే సంబంధిత విభాగాలకు చెందిన ఇంఛార్జిలతోపాటు సదరు పోలీస్‌స్టేషన్లకు చెందిన అధికారులను కమిషనరేట్ కేంద్రానికి పిలిపించి పనిపూర్తి అయ్యేంతవరకు ఇక్కడే ఉండేలా కూడా చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో గత నాలుగు సంవత్సరాల నుండి మొదటిస్థానంలో కొనసాగుతూ ఉన్నతాధికారులు ప్రశంసలు అందుకుంటున్న కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు ఆన్‌లైన్‌లో వివిరాలను ఎప్పటికప్పుడూ అప్‌లోడ్ చేయడంలోకూడా ముందుండేందుకు నూతనోత్తేజంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు ఎన్ శ్రీనివాస్(ఎల్అండ్ఓ), జి చంద్రమోహన్(పరిపాలన), ఏసిపిలు పి అశోక్, జె విజయసారధి, సుందరగిరి శ్రీనివాసరావు, మదన్‌లాల్, ఐటిసెల్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ నటేష్, ఎస్‌బిఐ వి శ్రీనివాస్‌లతోపాటుగా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు తీరుపై మండిపడ్డ విష్ణువర్ధన్ రెడ్డి

-టిడిపి దాడులకు భయపడేది లేదని వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): చంద్రబాబు నాయుడిపై ట్విట్టర్ వేదికగా ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. అధికారం కోసం నాడు వైశ్రాయ్ హోటల్‌లో తెలుగు జాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్‌పై చంద్రబాబు జరిపిన దుశ్శర్య పరంపర , కుట్రకోణం కొనసాగుతూనే ఉందన్నారు. . భౌతిక దాడులతో బీజేపీ నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయాలనుకోవడం మూర్ఖపు ఆలోచన అంటూ మండిపడ్డారు. ప్రజల తరఫున ప్రశ్నించడంలో తాను వెనకడుగు వేసేదిలేదని, ఇటువంటి దాడులకు తాము బెదిరేది లేదన్నారు. అణగారిన వర్గాలను అడ్డుపెట్టుకుని నీచపు రాజకీయ సంస్కృతితో మా గొంతు నొక్కడం అసాధ్యం అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై మరింత రెట్టింపుగా ఇక ముందూ నా వాణి వినిపిస్తానంటూ ఆయన ట్వీట్ చేశారు. తన మీద, తమ పార్టీ మీద మీ అనుకూల సామాజిక మాధ్యమాల ద్వారా చేసే తప్పుడు ప్రచారం ఇకనైన మానుకుంటే మంచిదని విష్ణువర్ధన్‌రెడ్డి హితవు పలికారు.

కరోనాతో భయాందోళనలు వద్దు

-రెండో డోస్ వేయంచుకున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కరోనా టీకా రెండో డోస్ తీసుకున్నారు. గత నెల 25న ఆయన ప్రైవేట్ వైద్యుల కోటాలో ఫస్ట్ డోస్ వేయించుకున్నారు. సరిగ్గా నెల రోజుల తర్వాత గురువారం ఉదయం జిల్లా ప్రధాన ఆస్పత్రిలో బూస్టర్ డోస్ తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా టీకాపై ఎలాంటి భయాందోళనలు అవసరం లేదన్నారు. ప్రజలకు వ్యాక్సిన్‌పై

అవగాహన కల్పించాలని డాక్టర్లకు సూచించారు. దేశవ్యాప్తంగా కరోనా వ్యాక్సినేషన్ జనవరి 16న ప్రారంభమయ్యింది. మొదటి విడుతలో భాగంగా ఆరోగ్య కార్యకర్తలకు టీకా ఇచ్చారు. అదే నెల 25న ప్రైవేటు దవాఖానల్లో కూడా వ్యాక్సినేషన్ ప్రారంభించారు. ప్రైవేట్ డాక్టర్ అయిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాలలో టీకా తీసుకున్నారు. దీంతో రాష్ట్రంలో కొవిడ్ టీకా వేయించుకున్న తొలి ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ నిలిచారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

జగిత్యాల, ఫిబ్రవరి 25: జిల్లా పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దర్శించుకున్నారు.

అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.

చిన్న జయంతి, పెద్ద జయంతికి మధ్య కొండగట్టుకు వేలాది మంది హనుమాన్ దీక్షపరులు వస్తారు

. ఇటీవల కాశీ సంకట హనుమాన్ దేవస్థానం దర్శించానని తెలిపారు. అక్కడ సైతం కొండగట్టు దేవస్థాన ప్రస్తావన వచ్చింది. త్వరలో హనుమాన్ నామ సంకీర్తన చేపడుతామని పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన దేవస్థానాల్లో కొండగట్టు ఒకటి. దేవాలయాల అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామన్నారు. దేవాలయాలకు బడ్జెట్ కేటాయించిన చరిత్ర ఒక్క తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు.

మేకలమందపై చిరుతపులి దాడి

-ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్న అటవీ అధికారులు

వికారాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): వికారాబాద్ జిల్లాలోని కులకచర్ల మండలంలో చిరుతపులి కలకలం సృష్టించింది. బుధవారం రాత్రి చెర్వు ముందలి తండాలో కెతావత్ లాల్య మేకల మందపై చిరుత దాడిచేసింది. దీంతో నాలుగు మేకలు మృతి చెందాయి. విషయాన్ని గ్రామస్తులు అటవీ అధికారులు తెలియజేశారు. దీంతో అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మెదక్ జిల్లాలోని హవేలిఘనపూర్ మండలం బొగుడభూపతిపూర్‌లో కూడా చిరుతపులి సంచరించింది. రెండు మేకలపై దాడిచేసి హతమార్చింది. దీంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. వీలైనంత తొందరగా చిరుతపులిని పట్టుకోవాలని అధికారులను కోరుతున్నారు.

చేనేత, హస్తకళా ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, ఫిబ్రవరి 25: చేనేతకు చేయూతనిద్దాం. చేతివృత్తి కళాకారులకు అండగా నిలుద్దామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో చేనేత, హస్తకళా ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో చేనేత నిరాధరణకు గురైందన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో చేనేతకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండుగలకు చేనేత చీరలను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు.

ఈ విధంగా చేనేత కళాకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉరిసిల్ల నేడు సిరిసిల్లగా మారిందన్నారు. బతుకుదెరువు లేక సూరత్, భీవండీలకు వలస వెళ్లిన నేతన్నలు ఇప్పుడు సొంత రాష్ట్రంలో తిరిగి ఊరకు వస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరి విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యతతో, ప్రణాళికాబద్ధంగా ముందుకువెళ్తున్నారని ప్రశంసించారు. చేనేతను ధరించి ప్రతి ఒక్కరం చేనేత వృత్తిదారులకు అండగా నిలుద్దామన్నారు.

పండ్ల మొక్కల పెంపకంతో కోతులకు చెక్

అటవీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా దృష్టి
అడవుల విస్తీర్ణం కోసం టేకు మొక్కల పెంపకం

భద్రాద్రి కొత్తగూడెం ,ఫిబ్రవరి25 (ఆర్ఎన్ఎ): కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు నాటనున్నామని డీఆర్‌డీఏ అధికారులు చెప్పారు. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసంగా చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు ఉంటాయని చెప్పారు. ఇప్పటివరకు నాటిన మొక్కలు పెరుగుతున్నాయని అన్నారు. అదే విధంగా 30 లక్షల టేకు మొక్కలను పెంచుతున్నామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి ప్లాంటింగ్ చేసేందుకు ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కోటిపైగానే మొక్కలు పెంచుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని 479 గ్రామ పంచాయతీలకు గాను ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో 45 నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచాయతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ

శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పున హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశిరచిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హరితహారం, వైకుంఠధామాల నిర్మాణానికి వచ్చే ఏడాదికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థం వైకుంఠధామాల నిర్మాణాన్ని వేగవంతం చేశామని, కొత్త పంచాయితీల ఏర్పాటుకు ముందు 205 గ్రామ పంచాయతీలకు 99 వైకుంఠధామాలు మంజూరైనట్లు పేర్కొన్నారు. వైకుంఠధామాల నిర్మాణం శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఒక్కొక్క వైకుంఠధామానికి రూ. 10 లక్షలు, చిన్న గ్రామ పంచాయతీలకు రూ. 5 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు కూడా వైకుంఠధామాలు మంజూరు చేస్తామన్నారు. ఒక్కొక్క వైకుంఠధామం నిర్మాణానికి కనీసం ఎకరం నుంచి అర ఎకరం స్థలం అందుబాటులో ఉంటే నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వైకుంఠధామాల నిర్మాణం కోసం దాతలు కూడా కొన్ని పనుల్లో భాగస్వామ్యం అందించాలని కోరారు. గతంలో వైకుంఠధామాల నిర్మాణంలో సరైన ప్రాధాన్యత లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అసౌకర్యాన్ని గుర్తించి నిర్మాణాలకు ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు.

జిడిపిలో ఈశాన్యా రాష్ట్రాల వాటా పెరగాలి

అప్పటి వరకు బిజెపి ప్రస్తానం కొనసాగుతుంది
అసోం పర్యటనలో కేంద్రమంత్రి అమిత్ షా

గౌహతి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): దేశ జీడీపీలో అసోం సహా ఈశాన్య రాష్ట్రాలు వాటా పెరిగే వరకూ అసోంలో ఐదేండ్ల కిందట ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం కొనసాగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో ఈ ప్రయాణాన్ని ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్, ఆరోగ్యమంత్రి హిమంత విశ్వ శర్మ ముందుకు తీసుకువెళుతున్నారని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శివాలయంగా పేరొందిన నాగోవ్ జిల్లాలోని మహా మృత్యుంజయ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం అమిత్ షా మాట్లాడారు. అసోం రాష్ట్రంలో హింస సమసి

నువ్వు నా ఒడిలో ఆడినోడివి

బీహార్ శాసనసభలో నితీశ్‌కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు

పట్నా,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): బీహార్ శాసనసభలో బుధవారం ఆసక్తికర ఘటన చోటుచేసుకున్నది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మాట్లాడుతుండగా.. ప్రతిపక్ష నాయకుడు తేజస్వీయాదవ్ మాటిమాటికి అడ్డుతగిలాడు. తన 15 ఏండ్ల పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాల గురించి సీఎం నితీశ్ కుమార్ సభలో చెబుతుండగా తేజస్వీయాదవ్ పలుమార్లు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ముందుగా తనను మాట్లాడనివ్వాలని, దానివల్ల మీక్కూడా ప్రయోజనం ఉంటుందని, ఆ తర్వాత మీరు చెప్పదల్చుకున్నది చెప్పండి అని నితీశ్‌కుమార్ తేజస్విని ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. అయినా తేజస్వి వినిపించుకోకుండా వాజ్‌పేయి హాయాంలో నితీశ్ కేంద్రమంత్రిగా పనిచేసినప్పుటి విషయాన్ని ప్రస్తావించబోవడంతో.. నితీశ్ అడ్డుపడి నేను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు నువ్వు చిన్నపిల్లాడివి. అప్పుడు నువ్వు నా ఒడిలో ఆడుకోలేదా..? అని చమత్కరించారు. దాంతో సభ్యులంతా ఒక్కసారిగా ఘొల్లున నవ్వారు.

ప్రైవేటు బ్యాంకులకూ ప్రభుత్వ వ్యాపారం

ప్రభుత్వ వాణిజ్య కార్యకలాపాల్లో ప్రైవేటు బ్యాంకులు పాలుపంచుకోవచ్చు

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ట్విట్టర్ ద్వారా వెల్లడి

న్యూఢిలీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు బ్యాంకులకు ఉపయోగపడేలా శుభవార్తను కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ప్రభుత్వ వాణిజ్య కార్యకలాపాల్లో ఇకపై ప్రైవేటు బ్యాంకులు పాలుపంచుకోవచ్చునని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఇప్పటివరకు ప్రభుత్వ వాణిజ్య కార్యక్రమాల్లో ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే పాల్గొనేవి. ప్రైవేట్ బ్యాంకులపై ఉన్న మారటోరియంను ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇకపై ప్రైవేటు బ్యాంకులు కూడా ప్రభుత్వ వాణిజ్య కార్యకలాపాల్లో పాల్గొననున్నాయి.ఈ నిర్ణయంతో ఇకపై ప్రభుత్వ కార్యకలాపాల్లో అన్ని బ్యాంకులకు సమాన అవకాశాలు దక్కనున్నాయి. ప్రైవేట్ బ్యాంకులకు సమాన అవకాశాలతో ఆర్థిక వ్యవస్థలో వృద్ధి సాధ్యమని ప్రభుత్వం నమ్ముతున్నది. ఈ నిర్ణయంతో వినియోగదారులకు అందించే ట్యాకులు, పెన్షన్లు, సేవింగ్స్ పథకాల్లో సేవలు మరింత మెరుగవుతాయని కేంద్రం భావిస్తున్నది. ఇతర ప్రభుత్వ వ్యాపారాలను చేపట్టడానికి ప్రైవేటు రంగ బ్యాంకులకు ఇప్పటినుంచి ఆర్బీఐ అధికారం ఇస్తుంది. ఎన్ఎస్ఈలో సాంకేతిక స్నాగ్ తర్వాత మార్కెట్లు తిరిగి ట్రేడింగ్ ప్రారంభించడంతో ఆర్థిక మంత్రి ప్రకటించిన ఈ నిర్ణయం నేపథ్యంలో నిఫ్టీ సూచీ పెరిగి 36,493.80 వద్దకు చేరుకున్నది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి ప్రైవేటు రంగ బ్యాంకులు కూడా వెలుగులోకి వచ్చి వాటి లాభాలు 4-5 శాతం పెరిగాయి. ఫలితంగా బీఎస్ఈ సెన్సెక్స్ 1,050 పాయింట్లకు పైగా పెరిగింది.

1 నుంచి 7వ తరగతి వరకూ సీబీఎస్ఈ

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

తర్వాత తరగతులకు ఒక్కో ఏడాదీ అమలు

సీబీఎస్ఈ విధానంపై సీఎం కీలక నిర్ణయం

అమరావతి,ఫిబ్రవరి25 : మన బడి నాడు - నేడుపై క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా నాడు నేడు కింద మౌలిక సదుపాయాలు మార్చిన స్కూళ్ల ఫొటోలు పరిశీలించిన సీఎం, రాష్ట్ర వ్యాప్తంగా పక్కా భవనాలు లేని 390 పాఠశాలలకు భవనాల నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్షలో సీబీఎస్ఈ విధానంపై సీఎం కీలక ప్రస్తావన చేశారు. 2021-22 విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 7వ తరగతి వరకూ సీబీఎస్ఈ విధానం అమలు చేయాలని తర్వాత తరగతులకు ఒక్కో ఏడాదీ అమలు చేయాలని ఆదేశించారు. దీంతో 2024 విద్యా సంవత్సరానికల్లా సీబీఎస్ఈ విధానంలోకి 1 నుంచి 10 తరగతి వరకూ విద్యార్థులు వస్తారని ఆయన అన్నారు. ఇక అంగన్ వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వాలన్న ఆయన చిన్నారులకు బోధన ఎలా చేయాలన్న దానిపై శిక్షణ.. అలాగే టీచర్లకు కూడా శిక్షణ కొనసాగాలని అన్నారు. ప్రతి రెండు నెలలకోసారి వారు ఎంతవరకు నేర్చుకున్నారన్నదానిపై ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించాలని జగన్ పేర్కొన్నారు. పరీక్షలో ఉత్తీర్ణులు అయ్యారా? లేదా? అన్నదానితో సంబంధం లేకుండా వారు ఎంతవరకు శిక్షణ కార్యక్రమాల ద్వారా అప్‌గ్రేడ్ అయ్యారో పరిశీలించి, మరింతగా వారికి ట్రైనింగ్ ఇవ్వాలని ఆయన అన్నారు. మొదటి దశ నాడు - నేడు పనులు మార్చి నెలాఖరుకల్లా పూర్తి చేయాలని స్కూళ్ళు మంచి కలర్‌ఫుల్‌గా మంచి డిజైన్లతో ఉండాలని అన్నారు. స్కూళ్ళలో ఇంటీరియర్ కూడా బావుండాలని, సెకండ్ ఫేజ్ నాడు-నేడులో మరింత మార్పులు చేయాలని జగన్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసే బెంచ్‌లు సౌకర్యవంతంగా ఉండాలని అన్నారు. పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపం రాకూడదన్న ఆయన నాణ్యతకు పెద్దపీట వేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత లేకపోతే సీరియస్‌గా తీసుకోవాలన్న ఆయన ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు లేని పరిస్థితి ఎక్కడా ఉండకూడదని అన్నారు.

నర్సారావుపేటలో దారుణం

డిగ్రీ విద్యార్థిని దారుణ హత్య

ప్రియురాలిని గొంతు నులిమి హత్య చేసిన ప్రియుడు

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థుల ధర్నా

రూ.కోటి చెల్లించాలని డిమాండ్

గుంటూరు,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): గుంటూరు జిల్లా నరసరావుపేటలో దారుణ ఘటన జరిగింది. డిగ్రీ చదువుతున్న విద్యార్థిని సహచర విద్యార్థి (ప్రియుడే) గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని గోవిందపురం మేజర్ కాలువలో పడేశాడు. గుంటూరు జిల్లా ముప్పాళ్ల మండలం గోళ్లపాలెంకు చెందిన కోట అనూష (19) నరసరావుపేటలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అదే కళాశాలకు చెందిన విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుకుందామని చెప్పి ఆమెను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని రావిపాడు తీసుకువెళ్లి అక్కడ గొంతు నులిమి హత్య చేశాడు. మృతదేహాన్ని కాలువలో పడేసి పోలీస్ స్టేషన్ వెళ్లి లొంగిపోయాడు. విషయం తెలిసిన వెంటనే నరసరావుపేట రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కళాశాల విద్యార్థులు, కుటుంబ సభ్యులు మార్చురీ వద్ద నుండి మృతదేహాన్ని తీసుకుని పల్నాడు రోడ్డు కూడలికి చేరుకుని ధర్నా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ హామీ ఇచ్చే వరకూ ధర్నా విరమించేది లేదంటూ తేల్చిచెప్పారు. సమాచారం అందుకున్న టీడీపీ, సీపీఐ, పలు ప్రజా సంఘాల నేతలు అక్కడకు చేరుకుని వారికి సంఘీభావం తెలిపారు. దాదాపు మూడు గంటలకు పైగా ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ఆందోళన కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

100 ఏళ్లు అన్నాడీఎంకే అధికారంలో ఉండాలి

జయలలిత జయంతి సభలో శశికళ ఆసక్తికర వ్యాఖ్యలు

అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేయబోతున్నట్టు ప్రకటన

తమిళనాడు,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): వందేళ్ల వరకు తమిళనాడులో అన్నాడీఎంకే అధికారంలో ఉండాలనేది జయలలిత ఆకాంక్ష అని శశికళ గుర్తు చేశారు. అందుకోసం ప్రతి ఒక్క అన్నాడీఎంకే కార్యకర్త కృషి చేయాలని%% విభేదాలు పక్కన పెట్టాలని సూచించారు. అమ్మ అభిమానులు అంతా చేతులు కలిపి పార్టీ విజయానికి కృషి చేయాలని%% రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి శత్రువును ఓడించేలా కష్టపడాలన్నారు. ఇందుకోసం త్వరలోనే పార్టీ నేతలు, కార్యకర్తలను స్వయంగా కలుస్తానంటూ శశికళ వ్యాఖ్యానించారు. జయలలిత మరణానంతరం అన్నాడీఎంకే పార్టీలో చీలికలు ఏర్పడ్డాయి. ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం, పళని స్వామి వర్గాలు ఒక్కటయ్యాయి. వీరిద్దరు కలిసి శశికళను పక్కన పెట్టారు. అదే సమయంలో అక్రమాస్తుల కేసులో నాలుగేళ్ల పాటు శశికళ శిక్ష అనుభవించారు. గతనెలలో బెంగళూరు జైలు నుంచి విడుదలైన శశికళ%% భారీ ర్యాలీగా అభిమానులతో కలిసి చెన్నై చేరుకున్నారు. అయితే మొదటి నుంచి శశికళను దూరంగా పెట్టిన పీఎస్ వర్గాలు%% అన్నాడీఎంకే నుంచి చిన్నమ్మను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అన్నాడీఎంకే నేతలతో కలిసేందుకు జయలలిత జయంతి కార్యక్రమాన్ని శశికళ కేంద్రంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. జయలలిత విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం%% శశికళ చేసిన వ్యాఖ్యలు సర్వత్రా ఆసక్తి రేపుతున్నాయి. ఉమ్మడి శత్రువు డీఎంకేను ఓడించేందుకు అమ్మ అభిమానులంతా ఏకం కావాలన్నారు. ఇందుకోసం విభేదాలు పక్కన పెట్టాలని కోరారు. శశికళ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. దీనిపై అన్నాడీఎంకే నేతలు ఏ విధంగా స్పందిస్తారనేది ఆసక్తి రేపుతోంది.

ఎలాంటి కాంట్రవర్సీ లేని వ్యక్తి వానిదేవి- కేకే

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): పీవీ నరసింహారావు సేవలు దేశానికి, రాష్ట్రానికి చేసింది ప్రజలు మర్చిపోలేదని ఎంపీ కె కేశవ రావు అన్నారు. కేకే తెలంగాణ భావన్‌లో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ సెక్రటరీ జనరల్ కే కేశవరావు, మూడు జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నగర మేయర్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ.. పీవీ గణాలు తన కూతురు వానిలో ఉన్నాయి. విద్యారంగంలో అనేక సేవలు వానిదేవి చేస్తున్నారు. ఎలాంటి కాంట్రవర్సీ లేని వ్యక్తి వానిదేవి అని ప్రశంసించారు. టీఆర్ఎస్ బలాలతోనే ఎమ్మెల్సీ ప్రచారంలోకి వెళ్తున్నాము. ప్రతిపక్షాల లాగా అనవసర విమర్శలు మేము చేయము. ఆరు సంవత్సరాలలో 1లక్ష 32వేల ఉద్యోగాలు సొంత రాష్ట్రం తెలంగాణలో ఇచ్చాము. విద్యా రంగంలో కేంద్రం దేశ ప్రజలకు, తెలంగాణకు చేసింది ఏమీ లేదని కేకే పేర్కొన్నారు.

ఇక అంతర్ధానం కానున్న ప్రభుత్వరంగం !

హైదరాబాద్, ఫిబ్రవరి 25:గత ప్రభుత్వాలన్నీ వ్యాపారం చేశాయా... అంటే ప్రధాని మోడీ మాటల్లో చెప్పాలంటే ఔననే అనాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి వివిధ ప్రభుత్వాల హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వరంగ సంస్థలన్నీ వ్యాపారం కోవలోకే వస్తాయని మోడీగారి ఆలోచనా విధానంగా ఉంది. ఆ లెక్కన ఇప్పుడున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ వ్యాపార సంస్థలుగా చూడాలి. వారంతా ఇలాంటి పనికిమాలిన పనులు చేసినందుకు తిట్టుకోవాలి. గుజరాత్ నుంచి వచ్చిన రాజకీయవేత్తగా మోడీ అన్నీ వ్యాపాం ధోరణిలోనే చూస్తున్నారని భావించాలి. లక్షలకోట్ల విలువైన ప్రభుత్వరంగ సంస్థలను ఇప్పుడు అమ్మకానికి పెట్టడం ఇప్పుడే వ్యాపారంగా చూడాలి. ప్రధాని మోడీ అప్పనంగా ఉన్న సంస్థలను తెగనమ్మడమే వ్యాపారంగా భావించాలి. ప్రభుత్వ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి వ్యాపారం చేయమని చెప్పడం దారుణం కాక మరోటి కాదు. గతంలో ఒక్కో సంస్థను తెగనమ్మే పద్ధతికి స్వస్తిపలికి బరితెగింపుగా ఏకంగా అన్ని సంస్థలను అమ్మాలని చూడడం పక్కా వ్యాపారంగానే చూడాలి. తనకు ఇష్టమైన వ్యాపారులకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి జరిగే వేలు శూన్యం. కేవలం అనుయాయులకు మాత్రమే ఈ సంస్థలను అప్పగించే అతిపెద్ద కుట్రలో భాగంగానే మోడీ ఎత్తుగడలు కనిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అధికార బిజెపితో పాటు, విపక్ష పార్టీలు, ప్రాంతీయ పార్టీలు స్పందించకుండా దేశం ప్రైవేట్ రంగం పెత్తనంలోకి పోవడం ఖాయం. ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోకపోతే ప్రజలు నడరోడ్డు పడతారు. ఉద్యోగ రంగం దెబ్బతింటుంది. ప్రభుత్వాన్ని ప్రైవేట్ వ్యక్తులు శాసించే స్థితికి చేరుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి నిర్ణయాలు బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంగా భావిస్తున్న ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఉండకపోవచ్చు. బ్రిటిషర్స్ కూడా ఇలాగే వ్యాపరం కోసం వచ్చి భారత్‌ను 200 ఏళు పాలించాలి. పోతూపోతూ దేశాన్ని ముక్కలు చేశారు. ప్రైవేట్ పెత్తనం పెరిగితే ప్రభుత్వ నిర్ణయాల్లో స్వేచ్ఛ ఉండకపోవచ్చన్న కనీస ఆలోచన కూడా ప్రధాని మోడీ చేయడం లేదనిపిస్తోంది. వారసత్వంగా వస్తున్నాయనే సెంటిమెంట్లతో ప్రభుత్వరంగ సంస్థలను అంటే పిఎస్‌యూలను నడపలేమని ప్రధాని నరేంద్ర మోడీ తెల్చి చెప్పారు. దెబ్బతిన్న పిఎస్‌యూల ఆర్థిక పరిపుష్టికి సాయం అందించడం అసాధ్యం అవుతుందని, భారం పడుతుందని వ్యాఖ్యానించారు. నష్టాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలు అనేకం ప్రజాధనంతో నెట్టుకువస్తున్నాయని, వీటిని ప్రైవేటీకరించక తప్పదని తేల్చిచెప్పారు.మొన్నటికి మొన్న సిఎంలతో వీడియో కాన్ఫరెన్స్‌ల సమావేశంలో తన అభిప్రాయాన్ని చెప్పి సిఎంలను అందుకు సిద్ధం చేసిన ప్రధాని మోడీ, తాజాగా చేసిన ప్రకటన ప్రజలకు గుదిబండ కానుందనడంలో సంబంధం లేదు. ఇక ప్రభుత్వరంగంలో ఉద్యోగాల కల్పన అన్నది కూడా ఉండకపోవచ్చు. ఇలా విద్య,వైద్యం తదితర రంగాలను కూడా తదుపరి దశలో పూర్తిగా ప్రైవేటీ కరించే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే వివిధ నిర్ణయాలపై పోరాటాలను ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో వ్యయసాయ చట్టాలు అమలు కావడం అనివార్యంగా మారింది. విశాఖ ఉక్కు కోసం ఎంత ఉద్యమించినా లాభం లేదని గ్రహించాలి. ప్రధాని మోడీ తీరుతో ప్రభుత్వం ప్రైవేట్ రంగానికి దాసోహంగా మరనుందన్న ఆందోళన కలుగుతోంది. తమ ప్రభుత్వం పిఎస్‌యూల ప్రైవేటీకరణకు కట్టుబడి ఉందన్న మోడీ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనంగా చూడాలి. కేవలం అత్యంత వ్యూహాత్మకమైన అణు ఇంధనం, అంతరిక్షం, రక్షణ, రవాణ, టెలీకమ్యూనికేషన్ వంటి రంగాలలో కేవలం నామాత్రపు ప్రభుత్వ వాటా ఉనికి ఉంటుందని, మిగిలిన పిఎస్‌యూల ప్రైవేటీకరణ తప్పదన్నారు. వ్యూహాత్మకం కాకుండా, భారంగా ఉన్న పిఎస్‌యూల ప్రవేటీకరణ అనివార్యం అనేదే తమ నిర్దిష్ట అభిప్రాయంగా ప్రకటించారు.

భారీ స్థాయి నష్టాలతో కుంటుతున్న పిఎస్‌యూలను నడిపించడం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రభుత్వం కుంటుతున్న వ్యాపారాలను నిర్వహించే వ్యాపారంలో లేదని ప్రధాని మోడీ తేల్చిచెప్పారు. ఇది కేవలం మోడీ నిర్ణయం మాత్రమే. భారతీయ జనతాపార్టీ నిర్ణయంగా చూడడానికి లేదు. ఆర్ఎస్ఎస్ నిర్ణయంగా భావించడానికి లేదు. ఎందుకంటే వీటిని తన గుప్పిట్లో పెట్టుకున్న ప్రధాని మోడీ వాటిని లెక్కచేసే స్థాయిలో లేరు. అలాగే బిజెపితో తన నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడేవారిని లేకుండా చేసుకున్నారు. ఇలా తనకు అనుకూలమైన వాతావరణం సృష్టించుకున్న తరవాతనే ప్రధాని మోడీ తన ఆలోచనలను కార్యరూపంలో పెడుతున్నారు. మోడీ ఆలోచనల వెనక కార్పొరేట్ శక్తులు ఉన్నాయని చెప్పడానికి ఏ మాత్రం సందేహం అవసరం లేదు. కుక్కను చంపడానికి పిచ్చిదని ముద్ర వేసినట్లుగానే ..నష్టాలలో ఉన్న పిఎస్‌యూల మూతకు నష్టాల బూచిని చూపుతున్నారు. సమర్థ నాయకుడుఉ అయితే దానిని లాభాలతో ప ట్టాలకు ఎక్కించే ప్రయత్నం చేయాలి. అలాకాకుండా పన్ను చెల్లింపుదార్ల నుంచి వచ్చే ధనంతో సాగుతూ కొట్టుమిట్టాడుతున్నాయని, వీటి నిర్వహణ భారాన్ని ఎంతోకాలం భరించడం జరగదని తేల్చారు. దాదాపు వంద వరకూ సరిగ్గా వినియోగంలో లేని లేదా ఉపయోగంలో లేని పిఎస్‌యులను త్వరలో మానిటైజ్ చేయడం ద్వారా ఆర్థిక వనరులను సృష్టించుకోవచ్చన్న అందమైన భ్రమలను ప్రజల కళ్లముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. చమురు సహజ వాయువులు, విద్యుత్ రంగాలకు సంబంధించి కూడా ఇటువంటి సద్వినియోగానికి రాని పిఎస్‌యూలు కూడా ఉన్నాయి. వీటిని విక్రయించడం ద్వారా దాదాపుగా రెండున్నర లక్షల కోట్ల రూపాయల వరకూ పెట్టుబడుల అవకాశాలు వస్తాయని మోడీ ప్రకటించారు. ప్రైవేటు రంగంతో ఇతోధిక పెట్టుబడులు తరలివస్తాయని, ప్రపంచస్థాయి ఉత్తమ ప్రమాణాలు అమలవుతాని తీయగా చెబుతున్నారు. అలంకారప్రాయంగా ఉన్న పిఎస్‌యూల వాటాల అమ్మకాలతో వచ్చే అపరిమిత ధనం ప్రజా అవసరాల ప్రాజెక్టులకు మళ్లించేందుకు వీలుంటుందని నమ్మబలుకుతున్నారు. బొగ్గు, పెట్రోలియం, ఇతర ఖనిజాల, బ్యాంకింగ్, బీమా, ఆర్థిక సేవల రంగాలలో కూడా ప్రభుత్వ వాటా అత్యల్పం అవుతుందని, వీటి భారీ ప్రైవేటీకరణ తప్పదని తేల్చి చెప్పారు. మొత్తంగా ఇప్పుడు ప్రధాని నిర్ణయమే ఇక ఫైనల్. దీనిని వ్యతి రేకించే సత్తా విపక్షాలకు గానీ, స్వపక్ష బిజెపికి గానీ లేదు. ఇక చోద్యం చూడడం ప్రజలవంతు కానుంది.

పల్లా గెలుపుతోనే సమస్యల పరిష్కారం : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ : మన ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తి. మన సమస్యలు ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద చెప్పే చనువు ఉన్న నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారీ మెజారిటీతో గెలిపించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

నల్గొండ - వరంగల్ - ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్, మరిపెడలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు.

ఎన్నికలు రాగానే కొంతమంది గంగిరెద్దుల వలె వస్తున్నారని, వారికి ఈ ప్రాంత సమస్యలు తెలియవన్నారు.

అలాంటి వారిని ఎన్నుకుంటే మనకు జరిగే ఉపయోగం ఏమీ ఉండదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే అన్ని వర్గాల గౌరవం పెరిగిందని, ఉద్యోగుల వేతనాలు పెరిగి, భద్రత వచ్చిందన్నారు.

కానీ కొంత మంది ప్రతిపక్ష నేతలు అమావాస్య, పున్నానికి వస్తూ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

ఇలాంటి వారికి ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు.

సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ మాలోత్ కవిత, జెడ్పీ చైర్ పర్సన్ కుమారి ఆంగోతు బిందు, ఎమ్మెల్యే శ్రీ రెడ్యా నాయక్, నూకల రంగారెడ్డి, కొంపల్లి శ్రీనివాసరెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

ఎక్కడైనా చర్చకు రెడీ

బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదు

బీజేపీకి ఎందుకు ఓటేయాలి

అభ్యర్థుల గెలుపు బాధ్యత ఎమ్మెల్యేలదే

వాణీదేవీ అర్హతలు దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి

జీహెచ్ఎంసీ పరిధిలోని పార్టీ ముఖ్యనేతలకు కేటీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ప్రభుత్వం ఆరేళ్లలో లక్షా 32వేల 799 ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ఎవరికైనా అనుమానం వుంటే తాను చర్చకు సిద్ధమన్నారు. ప్రధాని మోడీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు అన్నారు.. ఇప్పటికీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు.టీఎస్ ఐపాస్ ద్వారా 14 వేల పైన కంపెనీలు స్థాపించా మని.. ఇందులో 14 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాస అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

ఈ మేరకు జీహెచ్ఎంసీ పరిధిలోని మంత్రులు, ప్రజాప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్ వారికి దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పదేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 24 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. భర్తీ విషయంలో తాను చెప్పింది సరైంది కాదని ఎవరైనా భావిస్తే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేటీఆర్ చెప్పారు. తెరాస ప్రభుత్వం ఇప్పటివరకు ప్రభుత్వ శాఖల్లో నేరుగా, క్రమబద్ధీకరించినవి కలిపి మొత్తంగా 1,32,799 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆయన తెలిపారు. వాటిలో 36వేలకు పైగా ఉద్యోగాలు టీఎస్‌పీఎస్‌సీ ద్వారా చేపట్టినట్లు చెప్పారు. మరో నాలుగు వేల ఉద్యోగాల భర్తీ బాధ్యతను టీఎస్‌పీఎస్‌సీకి అప్పగించిన ప్పటికీ కోర్టు వివాదాల కారణంగా అవి వాయిదా పడినట్లు కేటీఆర్ వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ చేపట్టింది ఒక్క తెరాస ప్రభుత్వమేనన్నారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సురభి వాణీదేవికి ఉన్న అర్హతలు ఇతర పార్టీల అభ్యర్థులకు లేవని.. ఆమె విజయానికి కృషి చేయాలని నేతలకు కేటీఆర్ సూచించారు. విభజన హామీలు నెరవేర్చని భాజపాకు మనం ఓటు వేయాలా?లేదా? అనేది ప్రజలు ఆలోచించుకోవాలని కేటీఆర్ అన్నారు.

జీడీపీ పెంచుతామని చెప్పిన కేంద్రం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతుందని చురకలు అంటించారు. ఇవాళ పెద్దఎత్తున తెరాసపై దుష్ప్రచారం చేస్తున్న భాజపా నేతలు,, తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఒక్కపైసా తీసుకొచ్చారా? న్యాయవాదులు, పట్టభద్రులకు ఏమైనా చేశారా? ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పిన ప్రధాని మోదీ ఏడేళ్లుగా ఎన్ని సృష్టించగలిగారు? అని కేటీఆర్ ప్రశ్నించారు. మతాల పేరుతో రాజకీయం చేయకుండా జనహితం కోసం చేయాలని హితవు పలికారు. ఏడేళ్ల పాలనలో తెలంగాణ ప్రగతికి ఏమీ చేయని భాజపాకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఐటీఐఆర్‌ను భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేసిందని.. అలాంటి పార్టీకి యువత ఎందుకు ఓటేయాలని కేటీఆర్ ప్రశ్నించారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచందర్ రావుపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. బుధవారం పార్టీ నేతలతో మాట్లాడిన ఆయన.. ఏ ప్రభుత్వాలు చేయనన్ని ఉద్యోగ నియామకాలు చేశామని అన్నారు. చిరుద్యోగుల శ్రమదోపిడి తగ్గించామన్నారు. ఏ ప్రభుత్వం ఇవ్వని ఫిట్‌మెంట్‌ను టీఆర్ఎస్ సర్కార్ ఇచ్చిందన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి రూ. 100కోట్లు ఇచ్చామని, బీజేపీకి ఎందుకు ఓటేయాలో ఒక్క కారణం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందన్నారు. కేంద్రం నుంచి రామచందర్ రావు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. అన్యాయంగా మాట్లాడొద్దని రామచందర్ రావుకు హితవు పలికారు. మతం పేరిట రాజకీయం కాదని, జన హితం ముఖ్యమన్నారు. బీజేపీకి ఈ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచారన్నారు. బరిలో నిలిచి తేల్చుకునేందుకు పీవీ వాణి ముందుకు వచ్చారన్నారు.

కనురెప్ప పాటు కరంట్ పోదు

ఏ రాష్ట్రంలో బీజేపీ రైతులకు ఉచిత కరెంట్ ఇస్తుంది

బీజేపీ పాలిత రాష్ట్రాలు పదహారు ఉన్నాయి

అక్కడ ఎందుకు 24 గంటల ఉచిత విద్యుత్ లేదు

బీజేపీపై మండిపడ్డ మంత్రి హరీశ్ రావు

మెదక్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): మెదక్ జిల్లా చిన్న శంకరం పేటలో 12 కోట్ల 38 ల

బి.ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యపై పలు అనుమానాలు

భిన్న కోణాల్లో విచారణ చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): కిడ్నాప్ డ్రామాతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బీఫార్మసీ విద్యార్థిని (19) బుధవారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో అసలేం జరిగింది..? ఎందుకు ఆత్మహత్య చేసుకుంది..? అనే విషయాలపై ఇంకా స్పష్టత రాలేదని పోలీసులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే విద్యార్థిని ఆత్మహత్యకు సంబంధించి పలు విషయాలు వెలుగులోకి రాగా.. తాజాగా మరో కోణం బయటపడింది. కాగా కిడ్నాప్ డ్రామాతో నగరంలో సంచలనం సృష్టించిన ఘట్‌కేసర్ బీఫార్మసీ విద్యార్థిని కేసు విషాదాంత మైంది. ఆ కేసులో తీవ్ర విమర్శల పాలైన సదరు యువతి ఆత్మహత్య చేసుకుంది. షుగర్ టాబ్లెట్స్ మింగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసులో పోలీస్ శాఖను తప్పుదోవ పట్టించినందుకు గాను ఆమెకు శిక్ష పడే అవకాశముంది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ప్రస్తుతం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు తర్వాతే విద్యార్థిని మృతిపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. ఈ ఘటన జరిగిన తర్వాత వారం రోజులుగా విద్యార్థిని తీవ్ర మనస్తాపంతో ఆహారం తీసుకోలేదని సమాచారం. అలా ఆహారం లేకుండానే విద్యార్థినిని 11 రోజులుగా చీకట్లో ఉంచి తల్లిదండ్రులు పూజలు చేసినట్లు సమాచారం. దీంతో విద్యార్థిని శరీరంలోని పేగులు, లివర్ దెబ్బతినడంతో మృతి చెందినట్లు ప్రాథమిక రిపోర్టులో తెలినట్లు తెలుస్తోంది. ఇంకా దీనిపై పూర్తిగా సమాచారం తెలియరాలేదు. మంగళవారం రాత్రి భోజనం చేసిన తర్వాత.. విద్యార్థిని తండ్రి షుగర్, బీపీ మాత్రలు వేసుకుందామని చూడగా.. వాటిలో 15 మాత్రల దాకా తక్కువ ఉన్నట్టు గమనించారు. ఆ మాత్రలు మింగడం వలనే మంగళవారం తమ కుమార్తె అస్వస్థతకు గురైందని నిర్ధారించుకున్నారు. బుధవారం ఉదయం ఆమె నోటి నుంచి నురగలు రావడంతో వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం యువతి అమ్మమ్మ ఇంటివద్దే అంత్యక్రియలు నిర్వహించారు. అచితే బి ఫార్మసీ విద్యార్థినిని.. ఏంటీ ఈ పద్ధతి అంటూ తిట్టిపోశారు. ఇప్పుడు అయ్యోపాపం పిచ్చి పిల్ల అంటున్నారు. ప్రాణం పోకముందు ప్రాణం తీసేంతగా వేధిస్తారు. ప్రాణం పోయాక కొండంత జాలి కురిపిస్తారు. ముందు పెట్టిన శాపనార్థాలు, వేధింపులు మాత్రం నేరుగా ఆ యువతి మనసుకే తగిలాయి. జరిగిందంతా చూస్తే ఆ విద్యార్థిని మానసికంగా లేదనే విషయం అర్థమవుతోంది. అలాంటి విద్యార్థిని ప్రాణం తీసిందెవరు? జరిగింది ఆత్మహత్యే అయినా అందుకు కారణమైంది ఎవరు? సినిమాటిక్‌గా మొదలైన హైడ్రామా చివరికి సినిమాటిక్ గానే ముగిసింది. ఆమెపై అప్పటి వరకు ఆగ్రహంతో రగిలిపోయిన వాళ్లంతా అవాక్కయ్యారు.

ఎమ్మెల్సీగా చిన్నారెడ్డిని గెలిపించాలి

ప్రచారంలో రేవంత్ రెడ్డి పిలుపు

వనపర్తి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): శాసనసభ ఎన్నికల్లో ఓడించిన ప్రజలు వాస్తవాలు గ్రహించి అనంతరం ఎంపీగా తనను, ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డిని గెలిపించారని, అలాగే చిన్నారెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరారు. జీవన్‌రెడ్డితో కలిసి చిన్నారెడ్డి ప్రజా, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతారన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తిలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. చిన్నారెడ్డి గెలుపు నిరుద్యోగులు, ఉద్యోగులకు ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాటల్లో పడి నిరుద్యోగులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు మోసపోవద్దని కోరారు. సొంతంగా నాయకులను తయారు చేసుకోలేని భాజపా.. కాంగ్రెస్ నాయకులను కొనుగోలు చేస్తోందని రేవంత్ ఆరోపిం చారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, మాజీ ఎమ్మెల్యేలు సంపత్‌కుమార్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'వర్క్ ఫ్రమ్ హోమ్' మహిళలకు వరంగా మారిందా..!

కరోనా తొలి కేసు బయట పడి ఏడాది దాటినా దాని దుష్ప్రభావం ఇంకా మానవాళిని వేధిస్తూనే, భవిష్యత్తును అయోమయంలో పడేసింది. విశ్వమహమ్మారి ప్రపంచాన్ని కారుమబ్బులతో కమ్మేసి అప్రకటిత కర్ఫ్యూ లాంటి లాక్‌డౌన్ మరియు కరోనా విధించిన సామాజిక క్రమశిక్షణతో మానవాళి జీవనశైలిలో ప్రత్యేక మార్పులు వచ్చాయి. ఫేస్‌బుక్ మరియు గూగుల్ లాంటి బహుళజాతి సంస్థలతో మె?దలు దేశీయ కంపెనీల వరకు అన్నీ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానాన్ని ఆశ్రయించడం అనివార్యం అయ్యింది. కంపెనీల ఉద్యోగులు నేటికీ 'వర్క్ ఫ్రమ్ హోమ్' సేవలు అందిస్తూ, కంపెనీలు నూతన ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంతో పని చేసేలా ఎంపిక చేసుకోవడానికి ఇష్టపడుతున్నారు. కోవిడ్-19 విజృంభనతో వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు చేసే మహిళలపై విపరీత ప్రభావాన్ని చూపుతున్నాయి. గృహ మరియు కార్యాలయ బహువిధ పనులతో మహిళలు సదా నలిగి పోవడం కొత్త చరిత్ర ఏమీ కాదు. మార్చి-2020 నుండి వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు 30 శాతం పెరగడం గమనించబడింది. కరోనా లాక్‌డౌన్‌తో అన్ని విద్యా సంస్థలు తలుపులు వేసిన వేళ మహిళలు ఉద్యోగాలు వదిలి ఇంట్లో ఉండాల్సిన సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ సదవకాశం ఓ వరంలా వచ్చిపడింది. గృహ సంబంధ పనులతో పాటు ఇంట్లో కూర్చొని పనిచేయడం మహిళలకు తేలికగా అలవాటు అయ్యింది.

కరోనా కల్లోలంతో ఉద్యోగాలకు స్వస్తి పలకాల్సిన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆశాకిరణంగా మారింది. కరోనా విధించిన క్రమశిక్షణతో తెరుచుకున్న వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంతో పురుషులకు సమానంగా మహిళలు కూడా ఉద్యోగాలు చేయడంతో లింగ అంతరం తగ్గుతోంది. వర్క్ ఫ్రమ్ హోమ్‌తో ఇంటి పనులతో పాటు ఉద్యోగం చేయడానికి వెసులుబాటు రావడం మహిళలకు అనుకూలంగా మారాయి. నేటి నవ్య పని తీరుతో కార్యాలయ సమయం ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు అనే నియమం తొలగించబడింది. దూర ప్రాంతాలు మరియు ఇతర పట్టణాల నుంచి కార్యాలయాలకు చేరడానికి మహిళలు అనుభవించిన ఇక్కట్లు, వెచ్చించాల్సిన అదనపు సమయాలు తగ్గి పోయాయి. పిల్లల ఆలనా పాలన చూస్తూనే మహిళలు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంతో విధులు నిర్వహించడానికి కొన్ని ప్రత్యేక స్కిల్స్ అవసరం కానున్నాయి.

ఓ సర్వే ప్రకారం 64 శాతం కార్పొరేట్లు తమ ఉద్యోగులకు అవసరమైన ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డాటా సైన్స్ అండ్ అనలిటిక్స్, డాటా ఇంజనీరింగ్ లాంటి పలు నూతన సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక దూర విద్య కోర్సులతో శిక్షణలు ఇవ్వడానికి ఉత్సాహం చూపుతున్నాయి. ఈ విశ్వ విపత్తు సమయంలో మహిళలు తమ టెక్నికల్ మరియు సాఫ్ట్ స్కిల్స్‌ను పెంచుకుంటూ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరుతున్నారు. నేటి ఇన్ఫర్మేషన్ యుగంలో కార్పొరేట్ అవసరాలకు తగిన నైపుణ్యాలను (రీస్కిల్లింగ్) కలిగి ఉన్న మరియు ఆధునిక నవ్య స్కిల్స్‌ను అందిపుచ్చుకున్న (అప్‌స్కిల్లింగ్) మహిళా ఉద్యోగులు మాత్రమే మనగలుగుతారని మరువరాదు. ఇలాంటి మహిళలు తమ వేతనాలను మరియు పని ప్రదేశాల కోసం కార్పొరేట్లతో చర్చించి, నమ్మించే స్థాయికి చేరవచ్చు. మారుతున్న కాలం మరియు ఊహించని విపత్తులకు ధీటుగా మహిళలు తమ నైపుణ్యాలను పెంచుకుంటూ, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ, ఇంటిని చక్కదిద్దుకుంటూ ముందుకు సాగాలని కోరుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

'టోర్నమెంట్ ఫర్ ది బ్లైండ్' కప్ గెలుపు

విజయవాడ, ఫిబ్రవరి, 25: సింధు కోసం ఇండస్‌ఇండ్ బ్యాంక్ నాగేష్ ట్రోఫీ నేషనల్ టి 20 క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠభరితమైన ముగింపుతో సంఘటనల ముగింపులో ముగిసింది. బెంగళూరులోని అల్టియోర్ క్రికెట్ మైదానంలో ఈ రోజు ఆడిన ఫైనల్స్‌లో, ఆంధ్రప్రదేశ్ పరిస్థితులను చక్కగా ఉపయోగించుకుంది మరియు ఒడిశాలో ఆధిపత్యం చెలాయించిన ట్రోఫీని సంపాదించడానికి మొదటి నుంచీ ఉంది. టాస్ గెలిచిన కెప్టెన్ వెంకటేశ్వరరావు టాస్ గెలిచి తెలివిగా కదిలి, మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు; పెద్ద మొత్తాన్ని కూడబెట్టి ఒడిశాపై ఒత్తిడి తెచ్చే ఆలోచన వచ్చింది. అతను తన ఇన్నింగ్స్‌ను తండవ కృష్ణ (16 లో 22) తో బాగా ప్రారంభించాడు దుర్గా రావు (30 నుండి 47) తో విలువైన భాగస్వామ్యాన్ని కుట్టాడు, కేవలం 65 బంతుల్లో అజేయంగా 132 పరుగులు చేశాడు. అతను ఒడిశా బౌలర్లను మైదానంలోని అన్ని ప్రాంతాలకు పగులగొట్టాడు, 23 ఫోర్లు కొట్టాడు, ప్రత్యర్థికి బలీయమైన మొత్తాన్ని ఏర్పాటు చేశాడు (246/3). అతని బ్యాటింగ్ ప్రభావం ఒడిశా బౌలర్లందరికీ 10 కంటే ఎక్కువ రేట్లు కలిగి ఉంది. ఒడిశా వెంటాడటానికి ఒత్తిడి తెచ్చేందుకు ంఖ యొక్క దుర్గా రావు కీలక పాత్ర పోషించారు. అతను కేవలం 15 పరుగులు చేసి 2 వికెట్లకు 4 ఓవర్లు బౌల్ చేశాడు మరియు మ్యాచ్‌ను పూర్తిగా ంఖ కి అనుకూలంగా మార్చాడు, 10 వ ఓవర్ ముగిసే సమయానికి ఒడిశా 78 పరుగులు మాత్రమే చేశాడు. 20 వ ఓవర్లు ముగిసే సమయానికి ఒడిశా 166/5 (సుఖ్రామ్ – 33 నుండి 52, నకులా – 41 నుండి 40) సాధించారు. ఆంధ్రప్రదేశ్ 80 పరుగుల తేడాతో గెలిచి వరుసగా రెండోసారి ట్రోఫీని ఎత్తివేసింది. కె.సి. నారాయణ గౌడ, కర్ణాటక, దామోదర్, ప్రజా వ్యవహారాలు మరియు కమ్యూనికేషన్– దక్షిణ భారతదేశం, హిందూస్తాన్ కోకా– కోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ మనీష్ మిశ్రీ, జోనల్ హెడ్– సౌత్ 1, బ్రాంచ్ బ్యాంకింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, డాక్టర్ ప్రదర్శన కార్యక్రమంలో అరుణ, రామియా ఇన్స్టిట్యూట్, డాక్టర్ మహంతేష్ జి. కివదాసన్నవర్, వికలాంగుల వ్యవస్థాపక ట్రస్టీ సమార్థం ట్రస్ట్, సిబిఐ అధికారులతో హాజరయ్యారు. ట్రోఫీలను అందజేస్తూ కె.సి. కర్ణాటక గౌరవనీయ యువజన సాధికారత క్రీడల మంత్రి నారాయణ గౌడ మాట్లాడుతూ నిసమార్థం ట్రస్ట్ ఫర్ డిసేబుల్డ్ మరియు సిబిఐ నుండి ఇటువంటి కార్యక్రమాలు జరగడం చాలా సంతోషంగా ఉంది; ఇలాంటి వేదిక అన్ని అడ్డంకులను అధిగమించడానికి మరియు అత్యున్నత స్థాయిలో ప్రదర్శించడానికి ఆటగాళ్లను ప్రేరేపిస్తుంది. అంధుల కోసం సింధుఇండ్ నాగేష్ జాతీయ క్రికెట్ టోర్నమెంట్ చాలా మంది ప్రతిభావంతులైన క్రికెటర్లు విజయం మరియు కీర్తి కోసం తపన పడుతున్నారు. ఇండస్‌ఇండ్ బ్యాంక్ మనీష్ మిశ్రీ జోనల్ హెడ్– సౌత్ 1 బ్రాంచ్ బ్యాంకింగ్ నిమా సిఎస్ఆర్ కార్యక్రమాలు కేంద్రీకృతమై ఉన్నాయి మరియు సామాజికంగా, ఆర్థికంగా పర్యావరణంగా ఉన్న మొత్తం ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటాము.

నేరాల నియంత్రణలో సిసి కెమెరాలదే కీలక పాత్ర

–జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్నసిరిసిల్ల,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): నేరాల నియంత్రణతోపాటు, కేసులను ఛేదించడంలో సీసీ కెమెరాలు చాలా ఉపయోగపడుతాయని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని కల్లు దుకాణాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల సహాయంతో ఇప్పటికే పలు నేరాలను ఛేదించామని తెలిపారు. వీటిద్వారా చోరీలు, స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టవచ్చని, ఇలాంటి దొంగతనాలకు పాల్పడేవారు దొరికిపోతామని భయపడుతున్నారని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు పది కల్లు దుకాణాల్లో 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

ప్రభుత్వరంగ సంస్థల విక్రయం అభివృద్ధికి విఘాతం

ప్రజల ఉపాధి అవకాశాలను దెబ్బతీసే అతిపెద్ద నిర్ణయం

మండిపడుతున్న లెఫ్ట్ కార్మిక సంఘాల నేతలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ప్రభుత్వరంగ సంస్థల విక్రయాలతో ఏకంగా రూ 1.75 లక్షల కోట్లు వస్తాయని ప్రధాని చేసిన ప్రకటన చూస్తుంటే..ఎంతమేరకు ఆస్తులను కోల్పోవాల్సి వస్తుందో చెప్పడం లేదు. ప్రభుత్వరంగంలో ఏర్పాటు చేసిన సంస్థల విలువ లక్షల కోట్లలో ఉంటుంది. ఉదాహరణకు విశాఖ ఉక్కునే తీసుకుంటే మార్కెట్ వాల్యూ లక్షకోట్ల వరకు ఉంటుందని అంచనా. ఉక్కు ఫ్యాక్టరీ భూముల విలువతో సంస్థను కాపడుకోవచ్చు. కానీ మోడీకి అలా చేయడం ఇష్ట లేదు. ట్టుబడుల ఉపసంహరణ పక్రియను తమ ప్రభుత్వం మరింత వేగవంతం చేస్తుందన్న మోడీ ప్రకటనతో ఇంతకాలం ప్రజల చెమటతో నిర్మితమైన అనేక సంస్థలు అప్పనంగా అమ్ముడు కాబోతున్నాయి. దీనికి సంబంధించి పెట్టుబడుల అంశాల పరిశీలన వ్యాజ్యాల పరిష్కారానికి సాధికారిక కార్యదర్శుల బృందం ఏర్పాటు జరిగిందని కూడా మోడీ వెల్లడించారు. దేశంలోని రెండో అతి పెద్ద చమురు సంస్థ బిపిసిఎల్‌లో ప్రభుత్వ వాటాల విక్రయంతో, అదే విధంగా ఎయిరిండియా, షిప్పింగ్ కార్పోరేషన్ వంటి వాటితో అపార వనరులు సమకూరుతాయని తెలిపారు.

ప్రభుత్వం వాటాల విక్రయం ద్వారా నిర్దేశిరచుకున్న మొత్తాన్ని ఏయే సంస్థల వాటాల విక్రయాల నుంచి పొందాలనుకుంటున్న దానిపై వివరాలు తెలిపారు. హెలీకాప్టర్ సేవల సంస్థ పవన్ హన్స్, ఐడిబిఐ బ్యాంక్, కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి వాటి వాటాల విక్రయాలు వచ్చే ఆర్థిక సంవత్సరం ఆరంభం అయ్యే ఎప్రిల్ 1 నుంచి వేగవంతం అవుతాయి. వ్యాపారాలకు దిగడం ప్రభుత్వ వ్యవహారం కాదని, కేవలం పర్యవేక్షణ బాధ్యతనే ప్రభుత్వానిది అని తెలిపారు. ప్రభుత్వం స్వయంగా వ్యాపారం చేసే స్థానంలో ఉండాల్సినపనిలేదన్నారు. ప్రభుత్వ రంగం వైదొలిగే రంగాలలో ప్రైవేటు రంగం వస్తుందని, ఈ భర్తీ పక్రియ తప్పదని, సముచితమైన రీతిలోనే ఉంటుంది కాబట్టి దీనిని ఆహ్వానించకతప్పదన్నారు. 50 నుంచి 60 ఏళ్ల కిందటి విధానాలను పట్టుకుని వేలాడాల్సిన అవసరం లేదన్న తీరుపై వామపక్ష కార్మిక సంగాలు మండిపడుతున్నాయి. ట్రంప్‌కు పట్టినగతే మోడీకి పడుతుందని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అన్నారు. ఈ విధానాలలో సంస్కరణలు అత్యవసరం అన్నారు. భారీ పెట్టుబడులు, ప్రపంచంలోని అత్యుత్తమ విధానా లను, టాప్ క్వాలిటీ మేనేజర్లను, ఆధునిక టెక్నాలజీని తీసుకురావడం ప్రైవేట్ రంగంతోనే సాధ్యం అవుతుం దని ప్రధాని మోదీ కొత్తపల్లవి అందుకోవడంతో అనేక సంస్థలు అప్పనంగా అమ్మకానికి గురికాక తప్పవని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ రంగంలోని పలు సంస్థలను ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నదని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రజాధనాన్ని సద్వినియోగం చేయడమే ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేయడం అబద్ధమన్నారు. అన్ని రంగాల్లోని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించేందుకు మోడీ వచ్చిన నాటినుంచే చాపకిందనీరులా ప్రయత్నాలు మొదలయ్యాయని అన్నారు. దానికే ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఇప్పుడు మరింత స్పష్టంగా తేలిపోయిందన్నారు. ఇప్పటికే చమురు, గ్యాస్, విద్యుత్ లాంటి వివిధ రంగాల్లో ప్రయత్నాఉల ముమ్మరం అయ్యాయని అన్నారు. ప్రభుత్వ రంగంలోని పలు సంస్థలు నిరాదరణ కారణంగానే నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ఓ పథకం ప్రకారం వాటికి సహకారం ఇవ్వకుండా నష్టాల్లోకి నెట్టారని ఏచూరి అన్నారు. ప్రభుత్వం స్వయంగా సంస్థలను నడపడం అన్నది ప్రజల కోసమే అన్నారు. అది ఎప్పటికీ వ్యాపరం కాదన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను అమ్మడం ద్వారా వచ్చే నిధులను విద్య, ఆరోగ్య సంరక్షణ, తాగునీరు, శానిటైజేషన్ లాంటి ప్రజా సంక్షేమ పథకాలకు వెచ్చించనున్నట్లు ప్రధాని చేసిన ప్రకటనలో విశ్వసనీయత లేదన్నారు. నోట్ల రద్దు, జిఎస్టీ వంటి నిర్ణయాలతో ఇప్పటికే దేశం కుదేలయ్యిందని, సంస్థలను తెగనమ్మితే ఇక మరింత ప్రమదాం ముంచుకు రానుందన్నారు.

వసతి గృహాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

–అధికారులకు కమిషనర్ సూచన

జనగామ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ వసతి గృహాల్లో పారిశుద్ధ్యాన్ని పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ డా. యోగితా రాణా అన్నారు. గురువారం కమిషనర్, జిల్లా కలెక్టర్ కె. నిఖిలతో కలిసి ధర్మకంచలోని ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహ డార్మెటరీ, కిచెన్, స్టోర్స్, టాయిలెట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య విషయంలో ఎలాంటి చిన్న తప్పిదం లేకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. స్టోర్స్ రూమ్ గాలి ప్రసరించేలా కిటికీలు తెరచివుంచాలన్నారు. సీలింగ్ ఫ్యాన్లు ఎన్ని అవసరమౌ ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. బాలికలు చేయాల్సిన పనుల విషయమై టైం టేబుల్ ప్రదర్శించాలన్నారు. మెనూ ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వం వసతిగృహాల్లో డిజిటల్ లర్నింగ్ కేంద్రాల ఏర్పాటు, బాత్ రూముల్లో వేడి నీటి సౌకర్యానికి చర్యలు తీసుకోనుందని కమిషనర్ తెలిపారు. భోజనం, శానిటేషన్, త్రాగునీరు, రన్నింగ్ వాటర్ విషయంలో ఒక్క ఫిర్యాదు రాకుండా చూడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మకంతో వసతిగృహానికి పంపుతారని, ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా వసతిగృహ బాలికలతో సౌకర్యాలు, భోజనం గురించి, గుడ్లు, పాలు ఇస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా తమకు తెలుపాలని బాలికలకు సూచించారు.

సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టుల ద్వారా నాలుగు నియోజకవర్గాలకు సాగునీరు

హైదరాబాద్, ఫిబ్రవరి 25: సంగారెడ్డి, ఆందోల్, నారాయణ ఖేడ్, జహీరాబాద్ లకు సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టుల ద్వారా సాగు నీరందేలా ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో సంగారెడ్డి, మెదక్ జిల్లా నీటి పారుదలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరవెల్లి మల్లన్నసాగర్ నుండి కాలువల ద్వారా సింగూరు ప్రాజెక్టుకు వచ్చే నీటిని సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణ ఖేడ్, ఆందోల్ నియోజవర్గాలకు నీరందించేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. దీంతో దాదాపు 2.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుందని చెప్పారు.

సీఎం ఆదేశానుసారం త్వరలోనే సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నీటి పారుదలశాఖ అధికారులతోను, కలెక్టర్, ఆర్డీవోలు, నియోజవర్గ ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ నాలుగు నియోజకవర్గాలకు సాగునీరు అందించే విషయంపై కూలంకషంగా సమీక్షించనున్నట్లు తెలిపారు.

సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టుల ద్వారా నాలుగు నియోజకవర్గాల్లో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా సర్కిల్ పరిధిలోని ప్యాకేజీ 17, ప్యాకేజీ 18, ప్యాకేజీ 19 కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు.

వేగంగా పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆదేశించారు.

చాలా చోట్ల పనికిరాని యంత్రాలు స్క్రాప్ గా పడి ఉన్నాయని వాటన్నింటిని ఎప్పటికప్పుడు టెండర్లు పిలిచి డిస్పోజ్ చేయాలని సూచించారు. నీటి పారుదలశాఖ అధీనంలో ఉన్న భూములకు రక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి సీఈ వి. అజయ్ కుమార్, సంగారెడ్డి ఎస్ఈ మురళీధర్, మెదక్ ఎస్ఈ యేసయ్య, సంగారెడ్డి ఈఈ మధుసూదన్ రెడ్డి, జహీరాబాద్ ఈఈ సుబ్రమణ్య ప్రసాద్, నారాయణ ఖేడ్ ఈఈ రాజేంద్ర ప్రసాద్, నర్సాపూర్ ఈఈ కనగేశ్, మెదక్ ఈఈ శ్రీనివాసరావు, టీఈఐడీసీ ఈఈ ఖీమానాయక్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మల్లయ్య, డీసీఈ ఎం. అమృతరావు పాల్గొన్నారు.

ఇమేజింగ్ సామర్థ్యాల బలోపేతానికి మొదటి ఎం ఆర్ ఐ 'మాగ్నెటోమ్ లుమినా'

హైదరాబాద్, ఫిబ్రవరి 25: 2006 లో ప్రారంభించిన లూసిడ్ మెడికల్ డయాగ్నోస్టిక్స్ గత దశాబ్ద కాలంలో మెరుగైన సౌకర్యాలు, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ఇమేజింగ్, ప్రయోగశాల సేవల రంగంలో సరికొత్త విధానంతో కీలకమైన ఆరోగ్య సంరక్షణ నమూనాలో విప్లవాత్మక మార్పులు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక అంతటా విస్తరించి ఉన్న ఇది 32 కి పైగా కేంద్రాలకు విస్తరించింది. ఆరంభం నుండి ఇప్పటి వరకు దాదాపు అరవై లక్షల మంది రోగులకు సేవలు అందించిందన్నారు. లూసిడ్ డయాగ్నోస్టిక్స్ బయోమాట్రిక్స్ టెక్నాలజీతో సిమెన్స్ హెల్త్‌నర్స్ నుంచి అత్యాధునిక 3టీ ఓపెన్ బోర్ ఎంఆర్ ఐ స్కానర్ అయిన మాగ్నెటోమ్ లుమినాను జోడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మొదటి బయోమాట్రిక్స్ వ్యవస్థ ఇది.

హెల్త్‌కేర్ పరిశ్రమ కచ్చితమైన ఔషధం లేదా వ్యక్తిగతీకరించిన సంరక్షణ వలె, మాగ్నెటోమ్ లుమినా, రోగి యొక్క క్లినికల్ పరిస్థితి, శరీర నిర్మాణ శాస్త్రాలతో సంబంధం లేకుండా ప్రతి రోగికి వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందిస్తుంది. రోగులకు ప్రత్యేకమైన, వ్యక్తిగత లక్షణాలు 'బయోవేరిబిలిటీ' అంటారు. విభిన్న శరీరధర్మ శాస్త్రాలు, శరీర నిర్మాణాలు ఇమేజింగ్ ఫలితాల్లో అనవసరమైన వైవిధ్యాలకు కారణం కావచ్చు. రోగి జీవ వైవిధ్యతకు స్వయంచాలకంగా సర్దుబాటు చేయడం ద్వారా ఈ సవాళ్లను అధిగమించడానికి 'ఈ బయోమాట్రిక్స్' 'యం ఆర్ ఐ' టెక్నాలజీ సాంకేతికత సహాయపడుతుంది. ఈ విధంగా మానవ స్వభావాన్ని స్వీకరించడం ద్వారా, ఇది రోగులందరికీ పరీక్షలను వ్యక్తిగతీకరిస్తుంది.

భారతదేశంలోని సిమెన్స్ హెల్త్నియర్స్ వద్ద ఎంఆర్ఐ బిజినెస్ హెడ్ సుబోధ్ దివిగి మాట్లాడుతూ కేర్ డెలివరీని మా అత్యుత్తమ ఎంఆర్ టెక్నాలజీతో మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మాగ్నెటోమ్ లుమినా మా ప్రత్యేకమైన బయో మాట్రిక్స్ టెక్నాలజీని బయోవైరిబిలిటీకి స్వయంచాలకంగా స్వీకరిస్తోందన్నారు. కొత్త సింగో ఎంఆర్ ఎక్స్ఏ సాఫ్ట్‌వేర్ ప్లాట్ ఫాం, వేగవంతమైన స్కాన్లను నిర్ధారించే ప్రత్యేకమైన టర్బో సూట్ను మిళితం చేస్తోందన్నారు. తయారీ నుంచి ఫలితం వరకు, కొత్త స్థాయి ఎంఆర్ఐ వర్క్ఫ్లో క్లినికల్ ఆపరేషన్లను సమర్థవంతంగా క్రమబద్ధీకరిస్తో